

POLITICAL SCIENCE CBCS: FIRST YEAR SEMESTER PAPER – II

# BASIC ORGANS OF THE GOVERNMENT


***Dr.M.SUNDARA RAO M.A., B.Ed., P.hD***

***Dr L.H.R.GOVERNMENT DEGREE COLLEGE***

Author

**Dr M.SUNDARA RAO M.A., B.Ed., P.hD**

**Department of Political Science**

**Dr L.H.R. GOVERNMENT DEGREE COLLEGE**

**MYLAVARAM**

**KRISHNA DIST, A.P.**

# TABLE OF CONTENTS


| UNIT | TOPIC | PNO |
|---|---|---|
| I | Constitution (రాజ్యాంగము): రాజ్యాంగము – అర్థము,నిర్వచనం,లక్షణాలు ఆవశ్యకత | 5 |
| I | Classification Of The Constitution (రాజ్యాంగాల వర్గీకరణ) | 8 |
| I | Written Constitution (లిఖిత రాజ్యాంగము ప్రయోజనాలు లోపాలు) | 10 |
| I | Unwritten Constitution Merits and Demerits (అలిఖిత రాజ్యాంగము ప్రయోజనాలు లోపాలు) | 12 |
| I | దృడ రాజ్యాంగం యొక్క గుణ దోషములు | 15 |
| I | అదృఢ రాజ్యాంగం యొక్క గుణదోషాలు | 18 |
| II | ORGANS OF THE GOVERNMENT (ప్రభుత్వ అంగాలు): మాంటెస్క్యూ అధికార పృదఃక్కరణ సిద్ధాంతం ప్రయోజనాలు లోపాలు | 21 |
| II | ఏక సభ (Unicameralism) విధానము ప్రయోజనాలు లోపాలు | 23 |
| II | ద్విసభా (Bicameralism) విధానం ప్రయోజనాలు లోపాలు లేదా అనుకూల ప్రతికూల వాదనలు | 27 |

| | | |
|---|---|---|
| II | EXECUTIVE TYPES POWERS AND FUNCTIONS ( కార్యనిర్వాహక శాఖ రకాలు అధికారాలు విధులు) | 31 |
| II | న్యాయ శాఖ అధికారాలు విధులు | 36 |
| II | న్యాయ సమీక్ష అధికారం | 39 |
| III | FORMS OF GOVERNMENT (ప్రభుత్వరూపాలు): ఏక కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రయోజనాలు, లోపాలు | 41 |
| III | సమాఖ్య ప్రభుత్వం ప్రయోజనాలు, లోపాలు | 44 |
| III | పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలోని గుణదోషాలు (పార్లమెంటరీ ప్రభుత్వం యొక్క ప్రయోజనాలు, లోపాలు) | 47 |
| III | పార్లమెంటరీ,అధ్యక్ష తరహా ప్రభుత్వం యొక్క గుణ దోషాలు | 50 |
| IV | DEMOCRACY (ప్రజాస్వామ్యం):ప్రజాస్వామ్యం అర్థము నిర్వచనం లక్షణాలు రకాలు | 52 |
| IV | ప్రజాస్వామ్యం గుణ దోషాలు | 55 |
| IV | ప్రజాస్వామ్యం విజయవంతంగా పని చేయుటకు అవసరమైన అనుకూల పరిస్థితులు | 58 |
| IV | ప్రత్యక్ష ప్రజాస్వామ్యం పద్ధతులు | 61 |

| | | |
|---|---|---|
| **IV** | ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రయోజనాలు, లోపాలు | 64 |
| **IV** | పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం లక్షణాలు | 66 |
| **IV** | అభిప్రాయ నివేదన (Informulated Initiative) | 69 |
| **V** | Political Parties Pressure Groups And Public Opinion (రాజకీయ పార్టీలు ఒత్తిడి వర్గాలు మరియు ప్రజాభిప్రాయం): రాజకీయ పార్టీలు అర్థము, నిర్వచనము, విధులు | 72 |
| **V** | రాజకీయ పార్టీల వర్గీకరణ | 76 |
| **V** | భారతదేశంలో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భావానికి గల కారణాలు | 79 |
| **V** | సంకీర్ణ రాజకీయాలు | 82 |
| **V** | ప్రభావ వర్గాలు అర్థము, నిర్వచనం, రకాలు, విధులు ప్రాముఖ్యత | 85 |

# UNIT I–CONSTITUTION (రాజ్యాంగము): రాజ్యాంగము – అర్థము,నిర్వచనం,లక్షణాలు, ఆవశ్యకత

## Introduction

ఆధునిక రాజ్యాలు వివిధ రకాలైన రాజ్యాంగాలను అనుసరిస్తున్నాయి.18వ శతాబ్దం చివరి భాగంలో అమెరికా వలసలు నుండి వేరై అయినప్పటి నుండి రాజ్యాంగము అనే పదం వాడుకలోకి వచ్చింది. ఆధునిక రాజ్యం ఏది కూడా రాజ్యాంగాన్ని లేకుండా పరిపాలనా వ్యవస్థను కొనసాగించదు. ఒక రాజ్యానికి రాజ్యాంగము అత్యంత ఆవశ్యకమైనది. రాజ్యాంగం అంటే ఒక దేశం యొక్క మౌళిక శాసనము.

రాజ్యాంగాన్ని నిర్వహించడంలో రాజనీతి శాస్త్ర వేత్తలు విభేదించారు. అయినను కొంతమంది ఈ విధంగా నిర్వచించారు.

**అరిస్టాటిల్**

"రాజ్యము తనకు తానుగా నిర్ణయించుకున్న తన జీవన విధానమే రాజ్యాంగం"

**సర్ జాన్ ఆస్టిన్**

"అత్యున్నత అధికారమును చెలాయించు ప్రభుత్వ నిర్మాణమును నిర్ధారించేదే రాజ్యాంగం"

**రాజ్యాంగం యొక్క లక్షణాలు**

**రాజ్యాంగం లక్షణాలు**

- పీఠిక
- ప్రభుత్వము
- ప్రజల హక్కులు
- సార్వ జనీయత
- సరళత్వము
- స్పష్టత
- సవరణ విధానము
- సంక్షిప్తత

### 1. ప్రస్తావన లేదా పీఠిక

ప్రతి రాజ్యాంగమునకు ముందు ఒక ప్రస్తావన ఉంటుంది. దీనిలో రాజ్యాంగం యొక్క లక్ష్యాలు తెలియచేయబడతాయి. ఈ రాజ్యాంగాన్ని రూపొందించింది, ఎవరో ఎవరి ఉపయోగం కోసం తయారు చేయబడిందో ఏ ఆశయసాధనకు ఉద్దేశించబడిందో తెలియజేస్తుంది.

### 2. ప్రభుత్వము

ఇది ప్రజల జీవన కార్యకలాపాలను క్రమబద్ధం చేసేది ప్రభుత్వము. దీని గురించి స్పష్టంగా వివాద రహితంగా సందేహ రహితంగా తెలియజెప్పాలి. ప్రభుత్వ యంత్రాంగం గురించి స్పష్టం చేయాలి. శాసనసభ, కార్యనిర్వాహక వర్గం న్యాయశాఖ గురించి కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి తెలియజేయాలి.

### 3. ప్రజల హక్కులు

ప్రతి రాజ్యాంగములోనూ ప్రజల యొక్క హక్కులు చేర్చాలి. ఇవి స్పష్టంగా ఉండాలి. వీటిని సంరక్షించడంలో రాజ్యము యొక్క బాధ్యతను స్పష్టంగా తెలియజేయాలి.

### 4. సార్వజనీయత

దేశంలోని రాజ్యాంగము సార్వజనీయమై ఉండాలి. దానిలోని నిబంధనలు ప్రభుత్వంలోని వివిధ అంశాలకు సంబంధించి ఉండాలి. దీని వల్ల రాజ్యాంగం యొక్క పరిధి విస్తరించబడింది. రాజ్యములోని వ్యక్తులకు వివిధ సంస్థలకు వర్తిస్తుంది.

### 5. సరళత్వము

ఆదర్శ రాజ్యాంగము మరి దృఢముగా ఉండకూడదు. దేశములో కాలాను గుణంగా వచ్చే మార్పులకు ప్రజల యొక్క ఆశలకు, మారే అవసరాలకు అనుగుణంగా ఉండాలి.

### 6. స్పష్టత

రాజ్యాంగము అందరికీ అర్ధమయ్యేటట్లు ఉండాలి స్పష్టంగా ఉండాలి. దాని భాష స్పష్టంగా ఉన్నప్పుడు భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు అవకాశం ఉండదు.

### 7. సవరణ విధానము

కాలానుగుణంగా వచ్చే సామాజికమైన మార్పులకు అనుగుణంగా సవరించటానికి రాజ్యాంగంలో అవకాశం ఉండాలి.

### 8. సంక్షిప్తత

రాజ్యాంగము మరి పెద్దదిగాను మరీ చిన్నది గానూ ఉండకూడదు. అది సంక్షిప్తముగా ఉంటే మంచిది. రాజ్యాంగము క్లుప్తంగా ఉంటే అందులో నిబంధనలను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడానికి వీలు ఉంటుంది.

**రాజ్యాంగం యొక్క ఆవశ్యకత**

ఆధునిక కాలంలో ప్రతి రాజ్యము తప్పనిసరిగా రాజ్యాంగాన్ని కలిగి ఉండాలి. రాజ్యాంగం అనేది ఒక దేశం యొక్క మౌలిక శాసనం. ఈ మౌలిక శాసనానికి అనుగుణంగా దేశ పరిపాలన జరుగుతుంది. రాజ్యాంగము లేనిదే ప్రభుత్వం పనిచేయడం కష్టం. ప్రభుత్వం ఈ యొక్క అత్యధిక క అధికారాలను నియంత్రించుటకు రాజ్యాంగం అవసరం. ప్రభుత్వం యొక్క పోకడలను రాజ్యాంగం అరికడుతుంది. వ్యక్తి యొక్క వ్యక్తిగత వ్యవహారాలలో ప్రభుత్వం యొక్క జోక్యాన్ని రాజ్యాంగం తగ్గిస్తుంది. వ్యక్తి యొక్క వివిధ రకాల హక్కులను, వ్యక్తి యొక్క స్వేచ్ఛను కాపాడటానికి రాజ్యాంగం అవసరము. అరాచకమును అనిశ్చిత పరిస్థితులను నివారించడానికి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉంది. ఇది వర్తమాన భవిష్యత్ కాలాలలో రాజకీయ అనిశ్చిత పరిస్థితులను పరిమితం చేస్తుంది. పరిపాలనకు నియమ నిబంధనలకు శాసనాలకు అనుగుణంగా నడుచుకునే విధంగా చేస్తుంది. కాబట్టి ఈ ఆధునిక కాలంలో ప్రతి దేశానికి రాజ్యాంగము అవసరము.

# UNIT I – CLASSIFICATION OF THE CONSTITUTION

# (రాజ్యాంగాల వర్గీకరణ)

## Introduction

ప్రొఫెసర్ కె.సి వేర్ రాజ్యాంగాలను పరిమాణాత్మక, శాసనాత్మక, లిఖిత, అలిఖిత, దృఢ, అదృఢ, సమైక్య, ఏక కేంద్ర రాజ్యాంగాలుగా విభజించాడు.

**1. పరిమాణాత్మక శాసనాత్మక రాజ్యాంగాలు**

కాలానుగుణంగా వచ్చే సంస్కరణల ద్వారాను, అనుభవాల ద్వారాను, సాంప్రదాయాల ఫలితంగాను, న్యాయమూర్తుల తీర్పుల ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగాన్ని పరిమాణాత్మక రాజ్యాంగం అంటారు. Ex బ్రిటన్

రాజ్యాంగంలో ఒక పర్యాయం రాజ్యాంగ పరిషత్ చే గాని, రాజ్యాంగ నేత పార్లమెంట్ సమావేశం ద్వారా గాని, ప్రత్యేక రాజ్యాంగ సభ ద్వారా రూపొందించి గాని, అమలు పరిచిన రాజ్యాంగాన్ని శాసనాత్మక రాజ్యాంగం అంటారు.

Ex:– India.

**2. దృఢ, అదృఢ రాజ్యాంగాలు**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చడానికి వీలు లేని రాజ్యాంగాన్ని దృఢ రాజ్యాంగం అంటారు.Ex:–అమెరికా

ప్రజల యొక్క అవసరాలకు అనుగుణంగా తేలికగామార్చుకునే రాజ్యాంగాన్ని అదృఢ రాజ్యాంగం అంటారు. Ex:–ఇంగ్లాండ్.

**3. లిఖిత అలిఖిత రాజ్యాంగాలు**

రాజ్యాంగము ఒకటి గాని అంతకు మించి గాని అధికార పత్రాలలో లిఖించబడి ఉంటే దానిని లిఖిత రాజ్యాంగం అంటారు.

Ex:–అమెరికా, ఇండియా.

రాజ్యాంగ సూత్రాలు లిఖిత రూపంలో కాకుండా ఆచారాలు సాంప్రదాయాలు పై ఆధారపడిన రాజ్యాంగాన్ని లిఖిత రాజ్యాంగం అంటారు.

Ex:–ఇంగ్లాండ్.

**4. సమాఖ్య ఏక కేంద్ర రాజ్యాంగాలు**

కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ జరిగి వాటి వాటి పరిధిలో సంపూర్ణ స్వేచ్ఛ ఉంటే దానిని సమాఖ్య రాజ్యాంగం అంటారు.


Ex:–అమెరికా, ఇండియా

కేంద్ర పార్లమెంట్ కు దేశం మొత్తానికి శాసనాలు చేయడానికి అధికారాలు ఉంటే దానిని ఏక కేంద్ర రాజ్యాంగం ఉంటారు.

Ex:–ఇంగ్లాండ్.

**ముగింపు**

రాజ్యాంగాలు ఆయా దేశాల యొక్క రాజకీయ విధానమును బట్టి ప్రజల యొక్క ఆచారాలు సంప్రదాయాలను బట్టి ప్రజల యొక్క మారే అవసరాలను బట్టి పనిచేస్తాయి. ఇవి వివిధ దేశాలలో గల ప్రభుత్వ వ్యవస్థల మధ్య ఉన్న విభేదాలను వెల్లడించలేదు. అందువల్ల రాజ్యాల వర్గీకరణ పరిమిత విలువ ఉంటుంది.




# UNIT I – WRITTEN CONSTITUTION (లిఖిత రాజ్యాంగము ప్రయోజనాలు లోపాలు)

## Introduction

ఆలోచనా ఫలితంగా రూపొందించబడి, న్యాయబద్ధంగా చేయబడినదియే లిఖిత రాజ్యాంగము అంటారు. రాజ్యాంగము ఒకే న్యాయ పత్రంలో లేదా అంత కంటే ఎక్కువ పత్రాలలో ఉండవచ్చు. ఉదాహరణకు భారత రాజ్యాంగం భారత రాజ్యాంగ పరిషత్ రూపొందించినది. లిఖిత రాజ్యాంగం ఒకే పత్రములు ఉండవు. మూడవ ఫ్రెంచ్ రిపబ్లిక్ రాజ్యాంగము మూడు శాసనాలు గా మూడు భిన్న తేదీలలో అనగా 1876 వ సంవత్సరం ఫిబ్రవరి 24, 26, జూలై 26 రూపొందించబడినది.

### లిఖిత రాజ్యాంగ ప్రయోజనాలు

వాస్తవానికి లిఖిత అలిఖిత రాజ్యాంగంలో ప్రయోజనకరమైన బలహీనమైన అంశాలు ఉన్నాయి. లిఖిత రాజ్యాంగం లో ఈ క్రింది ప్రయోజనాలు ఉన్నాయి.




### 1. స్పష్టము, ఖచ్చితమైనది

లిఖిత రాజ్యాంగం లోని అంశాలు స్పష్టంగా కచ్చితంగా ఉంటాయి. దీనిని ప్రవీణులైన రాజ్యాంగ పండితులు, నిపుణులు తయారు చేస్తారు. గనుక అసందిగ్ధత, అనుమానాలకు అవకాశం తక్కువగా ఉంటుంది.

### 2. హక్కుల రక్షణ

హక్కులను రాజ్యాంగంలో లిఖించబడి వాటిని పరిరక్షించే నిష్పక్షపాతమైన న్యాయశాఖ ఉంటే ప్రజల స్వేచ్ఛ హక్కులకు భద్రతా అధికంగా ఉంటుంది.

### 3. స్థిరమైనది

లిఖిత రాజ్యాంగము తరచుగా సవరించడానికి వీలుండదు, స్థిరముగా ఉంటుంది.

## లిఖిత రాజ్యాంగం లోని లోపాలు

డాక్టర్ ఫైనర్ (Finer) అభిప్రాయం ప్రకారం అలిఖిత రాజ్యాంగం కంటే లిఖిత రాజ్యాంగము ఎక్కువ ప్రయోజనకరమైనది కాదు.




### 1. దేశ అభివృద్ధి కుంటుపడుతుంది

సాధారణంగా లిఖిత రాజ్యాంగము దృఢ రాజ్యాంగమై ఉంటుంది. అది మారే పరిస్థితులతో పాటు మారక పోవచ్చు కానీ అది దేశ ప్రగతికి అవరోధం కావచ్చు.

### 2. విప్లవాలకు అవకాశం

ఈనాడు రాయబడిన రాజ్యాంగం మారిన పరిస్థితుల దృష్ట్యా ప్రజా అవసరాలను ప్రతి ప్రతిబింబించక పోవుటచే అది ప్రజలు నిరాకారింపడవచ్చు. విప్లవాలకు గల ముఖ్య కారణం, జాతులు అభివృద్ధి చెందకపోవడంతో పాటు రాజ్యాంగాలలో  మార్పు లేకుండటే  అని" మెకాలే" చెప్పినాడు.

### 3.వివాదాస్పదమైన అంశాలకు తావు ఉంటుంది

అలిఖిత రాజ్యాంగం వలె లిఖిత రాజ్యాంగంలో కూడా వివాదాస్పద అంశాలకు అవకాశం ఉంటుంది. పైగా లిఖిత రాజ్యాంగానికి న్యాయశాఖ వ్యాఖ్యానాలు అవసరం ఉంటుంది. అందుకు  భారత్ అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగాలే ఉదాహరణలు.

### 4. ఉత్తమ ప్రభుత్వం కాదు

అలిఖిత రాజ్యాంగము గల దేశంలో కంటే లిఖిత రాజ్యాంగం గల దేశానికి భిన్నమైన ప్రభుత్వము ఉంటుందనే భావన పొరపాటని "ఫైనర్" అభిప్రాయం. అలిఖిత రాజ్యాంగానికి గల గౌరవ ప్రతిపత్తిలలో లిఖిత రాజ్యాంగము తీసిపోదు.

# UNIT I – UNWRITTEN CONSTITUTION MERITS AND DEMERITS (అలిఖిత రాజ్యాంగము ప్రయోజనాలు లోపాలు)

## Introduction


చాలా వరకూ ఆచారాలు, సాంప్రదాయాలు, వాడుకలు ప్రాతిపదికగా ఏర్పాటు అయినది లిఖిత రాజ్యాంగము. అది చరిత్ర పరిణామాల ఫలితంగా లిఖిత శాసనము ద్వారా కాక, వాడుక ప్రాతిపదికగా చాలా వరకూ అభివృద్ధి చెందినది. అలిఖిత రాజ్యాంగము ఆధునిక ప్రపంచంలో రాజ్యాంగానికి ఏకైక ఉదాహరణ బ్రిటిష్ రాజ్యాంగమే.

### బేధము వాస్తవం కాదు

లిఖిత, అలిఖిత రాజ్యాంగానికి గల తేడా ఆసక్తితో కూడుకున్నది. వాస్తవానికి ఏ రాజ్యాంగం కూడా పూర్తిగా అధికృత మాత్రమే గాని లిఖిత కాదు. ఒక దేశం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆ దేశపు రాజ్యాంగం మారాలి. కాబట్టి లిఖిత రాజ్యాంగ అభివృద్ధి విస్తరణలకు అవకాశం ఉండవలెను. ఎముకలగూడు అయిన లిఖిత రాజ్యాంగాన్నికి మాంసం అనేడి ఆచారాలు, సాంప్రదాయాలు,ఉంటేనే జీవము,చలనము ఉంటుంది. అదే విధంగా ఇతర రాజ్యాంగాలలో అనేకమైన సాంప్రదాయాలను చేయవలసి వస్తుంది. కాబట్టి ఈ ఈ విధంగా వర్గీకరించడం అయినదని C.F.స్ట్రాంగ్ చెప్పినాడు. అతడు ఈ రెండు రకాల రాజ్యాంగలకు గల తేడాను వర్ణించినాడు. కాబట్టి కాలగమనంలో లిఖిత రాజ్యాంగంలో అనేక అంశాలు చోటు చేసుకుంటాయి. అలాగే రాజ్యాంగంలలో చాలా భాగము లిఖిత అంశాలను కు స్థానము ఏర్పడుతుంది. ఈ రెండు రకాల రాజ్యాంగాలలో ఈ మార్పు అనివార్యం. కావున ఈ వర్గీకరణ ఆ సత్యము, తప్పుదారి పట్టించేదనీ, భ్రమ కలిగించేదనీ C.F.స్ట్రాంగ్ చెప్పినాడు.

### అలిఖిత రాజ్యాంగం ప్రయోజనాలు

అలిఖిత రాజ్యాంగంలో కొన్ని ప్రయోజనాలు కలవు. అవి



**1. కాల పరిస్థితులకు అనువైనది**

అలిఖిత రాజ్యాంగం ఆచారాలు వాడుకల పై ఆధారపడి ఉంటుంది. కాబట్టి మారే పరిస్థితుల దృష్ట్యా దీనిని మార్చటం సులభము.


**2. విప్లవాలు నివారించవచ్చు**

ఏ అత్యవసర పరిస్థితి ఏర్పడిన అందుకు అనుగుణంగా అలిఖిత రాజ్యాంగము సవరించవచ్చు. ఈ విధంగా విప్లవాలను నివారించవచ్చు. ఇటువంటి సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి రాజ్యాంగాన్ని సవరించవచ్చు. ఇందుకు బ్రిటిష్ రాజ్యాంగము మంచి ఉదాహరణ.

**3. సహజమైనది**

అన్ని రాజ్యాంగాల కంటే జాతీయ జీవన విధానంతో పాటు సహజంగా అభివృద్ధి చెందిన రాజ్యాంగమే అత్యుత్తమమైనది అని న్యాయమూర్తి" కూలీ" అభిప్రాయపడ్డాడు.

**అలిఖిత రాజ్యాంగం యొక్క లోపాలు**




**1. అస్థిరమైనది**

అలిఖిత రాజ్యాంగాలు అస్థిరమైనవి అని విమర్శించ పడ్డాయి. శాశ్వతముగా ఉంటాయని నమ్మకము ఉండదు.

**2. జుడిషియల్ ట్రిబ్యునల్సుకు ఆట వస్తువు**

ఇవి అలిఖిత రూపంలో ఉంటాయి గనుక జుడిషియల్, క్రిమినల్ ల చేతులలో ఆట వస్తువులుగా మారవచ్చు. ఏది లిఖిత రూపంలో ఉండదు. గనుక న్యాయమూర్తుల వ్యాఖ్యానాలు ప్రామాణికంగా తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

**3. ప్రజాస్వామ్యమునకు అనుకూలం కాదు**

అలిఖిత రాజ్యాంగము రాజరికపు వ్యవస్థల సమాజాలకు అనుకూలమైనది అని విమర్శకుల అభిప్రాయం. ఇది ప్రజాస్వామ్యానికి అనుకూలము కాదు. ఇది వాడుకల,సాంప్రదాయాల పై ఆధారపడి ఉంటుంది. కనుక సామాన్య ప్రజలు వీటిని నమ్మలేక లేకపోవచ్చు.

**ముగింపు**


ఈ రెండు రాజ్యాంగంలోని గుణ దోషాలు ఎలా ఉన్నప్పటికీ లిఖిత రాజ్యాంగం ప్రజాదరణ ఎక్కువగా ఉంది. అలిఖిత రాజ్యాంగాలకు ఏకైక ఉదాహరణ బ్రిటిష్ రాజ్యాంగము. మిగిలిన ప్రపంచ దేశాలన్నింటికీ లిఖిత రాజ్యాంగాలు ఉన్నాయి. పైగా ఒకసారి లిఖిత రాజ్యాంగమును అవలంభించిన ఏ దేశం దానికి స్వస్తి చెప్పి అలిఖిత రాజ్యాంగము చేపట్టలేదు. కానీ చాలా తక్కువ దేశాలు అలిఖిత రాజ్యాంగాలతో ప్రారంభమైన లిఖిత రాజ్యాంగం వైపు మార్పు చెందుతున్నాయి.

# UNIT I – దృఢ రాజ్యాంగం యొక్క గుణ దోషములు

## Introduction

Lord Bryce, David Garner రాజ్యాంగంములను దృఢ, అదృఢ రాజ్యాంగాలుగా వర్గీకరించుట శాస్త్రీయం అని అభిప్రాయపడ్డాడు. Lord Bryce తన సుప్రసిద్ధ గ్రంథమైన "Students in History and Jurisprudence"లో ఈ వర్గీకరణను ప్రస్తావించాడు.

**దృఢ రాజ్యాంగ ప్రయోజనాలు:**




### 1. స్థిరమైనవి

దృఢ రాజ్యాంగము స్థిరముగా నిశ్చలమైనది. మేధావులు రాజ్యాంగ పండితులు దీనిని తయారు చేస్తారు. కావున దీనికి స్థిరత్వం ఎక్కువ. దీర్ఘకాల చర్చలు సమావేశాలు ఫలితంగా ఇది ఏర్పడుతుంది. శాసనసభ తొందరపాటు నిర్ణయాలు నుండి కాపాడబడుతుంది.

### 2. స్పష్టత

దీనిలో ఉపయోగించిన భాష చాలా స్పష్టంగా అందరికీ అర్థమయ్యేటట్లు ఉంటుంది. కనుక దృఢ రాజ్యాంగము గందరగోళం నివారిస్తుంది.

### 3. హక్కుల పరిరక్షణ

ఇది ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను కాపాడుతుంది. హక్కులు బాధ్యతలు రాజ్యాంగంలో చేర్చబడి ఉంటాయి. ఇది అల్పసంఖ్యాకుల యొక్క హక్కుల పరిరక్షణకు సంరక్షకునిగా వ్యవహరిస్తుంది.


### 4. సమాఖ్య వ్యవస్థకు అవసరము

సమాఖ్య వ్యవస్థలో అధికారాలు కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ చేయబడతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య తగాదాలను దృఢ రాజ్యాంగము మాత్రమే నివారిస్తుంది.

### 5. ప్రజల విశ్వాసాన్ని పొందుతుంది

దీనిని తరచుగా మార్చడానికి అవకాశం లేదు. కాబట్టి ప్రజల యొక్క విశ్వాసాన్ని పొందుతుంది. తరచూ మార్చే రాజ్యాంగాన్ని ప్రజలు నమ్మరు.

### దృఢ రాజ్యాంగ దోషములు:




### 1. జాతీయ ప్రయోజనాలకు ప్రమాదకరం

దృఢ రాజ్యాంగము యొక్క నిబంధనలను మార్చడం కష్టం ఇటువంటి పరిస్థితి జాతీయ అభివృద్ధికి ఆటంకం. మారుతున్న ప్రజల యొక్క అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చడానికి వీలు ఉండాలి. కానీ రాజ్యాంగం అట్లా మార్చడానికి వీలు లేదు. ఉదాహరణకు అమెరికాలో 13 రాష్ట్రాలు కలిసి రాజ్యాంగ సవరణను నిరోధించవచ్చు.

### 2. విప్లవాలకు అవకాశము

కాలాను గుణంగా రాజ్యాంగాన్ని మార్చకపోతే దేశంలో విప్లవాలు సంభవిస్తాయి. రాజ్యాంగములు యధాస్థితి లో ఉండటమే విప్లవాలకు ముఖ్య కారణం అని 'లార్డ్ మెకాలే' అభిప్రాయపడ్డాడు.

### 3. సాంప్రదాయ స్వభావము

దృఢ రాజ్యాంగము లిఖిత రాజ్యాంగమై ఉంటుంది. దీని నిర్మాతలు భవిష్యత్తు పరిస్థితులను ఆలోచించరు. ప్రజల యొక్క మారుతున్న అవసరాలను పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాలు మార్చబడాలి. కానీ దృఢ రాజ్యాంగం సాంప్రదాయ స్వభావము కలదు. కనుక ఇది అభివృద్ధి నిరోధకము.

### 4. న్యాయస్థానాల ప్రాముఖ్యత

దృఢ రాజ్యాంగము అమలులోకి ఉన్న దేశాలలో న్యాయశాఖ ఎక్కువ అధికారాన్ని అనుభవిస్తుంది. న్యాయమూర్తులు సాంప్రదాయ తత్వం గల వారై ప్రజల యొక్క మారే పరిస్థితులకు అనుగుణంగా తీర్పులు ఇవ్వరు.

### 5. పార్టీ ఒత్తిడులు

దృఢ రాజ్యాంగంలోని వివిధ నిబంధనలు వివాదాస్పదమై ఉంటాయి. అందువల్ల రాజకీయ పార్టీలు వీటిని జాతీయ సమస్యగా మార్చి ఆ నిబంధనలు మార్చటానికి తమ దృష్టిని కేంద్రీకరిస్తాయి. కాబట్టి దృఢ రాజ్యాంగము పార్టీ ఒత్తిడులకు లోనవుతుంది.

# UNIT I – అదృఢ రాజ్యాంగం యొక్క గుణదోషాలు

## Introduction

రాజ్యాంగ సవరణకు ప్రత్యేక పద్ధతి అవసరం లేకుండా సాధారణ పద్ధతి ద్వారా మార్చడానికి వీలు అయ్యే రాజ్యాంగం అదృఢ రాజ్యాంగము. దీనిలో రాజ్యాంగ శాసనానికి సాధారణ శాసనానికి తేడాలేదు. ఉదాహరణకు ఇంగ్లాండ్ దీనిలోని న్యాయస్థానాలకు తక్కువ అధికారాలు ఉంటాయి. శాసనసభకు ఎక్కువ అధికారాలు ఉంటాయి.

**ప్రయోజనాలు:**

1. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవచ్చు
2. విప్లవాల నుండి దేశాన్ని రక్షిస్తుంది
3. ప్రజల ఆశనెరవేర్చ బడతాయి
4. జాతీయతను ప్రతిబింబిస్తుంది

### 1. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవచ్చు

రాజ్యాంగ శాసనానికి సాధారణ శాస్త్రానికి తేడా ఉండదు. కనుక దీనిని సులభంగా మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ఇంగ్లాండ్ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో బ్రిటీష్ పార్లమెంటు యొక్క పదవీ కాలమునకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పొడిగించడం జరిగింది. కానీ దృఢ రాజ్యాంగం అమలు లో ఉన్న అమెరికాలో ఇది సాధ్యం కాలేదు.

### 2. విప్లవాల నుండి దేశాన్ని రక్షిస్తుంది

దీనిని ప్రజల యొక్క అవసరాలకు అనుగుణంగా మార్చవచ్చు. గనుక విప్లవాలను నివారిస్తుంది. ఉదాహరణకు బ్రిటన్ అనేక ప్రమాదకర సంఘటనలు నుండి అ దృఢ రాజ్యాంగం వల్ల బయటపడింది.

### 3. ప్రజల ఆశలు నెరవేర్చబడతాయి

ప్రజాభిప్రాయాన్ని బట్టి అదృఢ రాజ్యాంగము పని చేస్తుంది. కనుక ఇది ప్రజల యొక్క ఆశలను నెరవేర్చి బాధ్యతాయుతంగా నడుచుకుంటుంది.

### 4. జాతీయతను ప్రతిబింబిస్తుంది

ప్రజాభిప్రాయాన్ని బట్టి పని చేస్తూ ప్రజల మారే అవసరాలను బట్టి పరిస్థితులను బట్టి పనిచేస్తుంది. కాబట్టి ఇది జాతీయతను ప్రతిబింబిస్తుంది.

### దోషాలు:




### 1.అస్థిరత్వము

అదృఢ రాజ్యాంగము చాలా అస్థిరంగా ఉంటుంది. శాశ్వతము ఉండదు. రాజకీయ నాయకుల యొక్క ప్రభావమునకు గురి అయి తరచూ మార్చబడుతుంది.

### 2. ఆట వస్తువు

దీనిని మార్చుట చాలా సులభం,కనుక తరచూ మార్పులకు గురవుతుంది. అధికారంలో ఉన్న పార్టీ చేతిలోనికి ఇది ఆటవస్తువుగా మారుతుంది. దీనిని సవరించిన అప్పుడు జాతీయ ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

### 3. అన్ని రకాల ప్రజలకు సరిపడదు

ఈ రాజ్యాంగము నకు ప్రజలు రాజకీయ పరిజ్ఞానము జాగవృత్తత గల వారై ఉండాలి. కనుక ఇది అన్ని రకాల ప్రజలకు సరిపడదు.

### 4. సమాఖ్య వ్యవస్థకు సరిపడదు

సమాఖ్య లో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ జరుగుతుంది. కాబట్టి అది లిఖితమై ఉండాలి. కానీ అదృఢ రాజ్యాంగము అటువంటి అధికార విభజన చేయదు. కనుక ఇది సమాఖ్య వ్యవస్థకు సరిపడదు.

### ముగింపు


ఈ వర్గీకరణ మొత్తానికి వాస్తవం కాదు ఆయా దేశాలలో ప్రజల యొక్క రాజకీయ పరిజ్ఞానం మనస్తత్వం ఆర్థిక పరిస్థితులు మొదలగు వాటిపై పనిచేస్తాయి. ఈ రెండు రకాలైన రాజ్యాంగాల లో ఏది మంచిదో స్పష్టంగా చెప్పడం కష్టం రాజకీయ చైతన్యం కలిగిన దేశాలలో ప్రజలకు అదృఢ రాజ్యాంగం సరిపడితే రాజకీయ పరిజ్ఞానం తక్కువగా ఉన్న దేశాలలోని ప్రజలకు దృఢ రాజ్యాంగము శ్రేయస్సు కరముగా ఉంటుంది.

# UNIT II – ORGANS OF THE GOVERNMENT (ప్రభుత్వ అంగాలు)

## మాంటెస్క్యూ అధికార పుదఃక్కరణ సిద్ధాంతం ప్రయోజనాలు లోపాలు

### Introduction

ప్రభుత్వ శాఖలైన శాసనశాఖ,కార్యనిర్వాహక, న్యాయ శాఖల మధ్య సంబంధాలు ఏ విధంగా ఉండాలనే దానిపై రాజనీతి శాస్త్రవేత్తల్లో ఏకాభిప్రాయం లేదు. వివిధ రచయితలు వివిధ రకాలైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే మాంటేస్క్యూ అనే శాస్త్రవేత్త ప్రభుత్వ శాఖల మధ్య దూరం ఉండాలని అనగా మూడు శాఖలు వేర్వేరుగా ఉండాలని వాదించాడు. ఫ్రెంచ్ దేశానికి చెందిన ఈ తత్వవేత్త 1748 సంవత్సరంలో The Spirit of Laws అనే గ్రంథంలో ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.ఇతడు ఫ్రాన్స్ దేశంలో 14 వ Luee ఈ కాలంలో జీవించాడు.




ఆనాడు ఫ్రెంచ్ దేశంలో నియంతృత్వం అమల్లో ఉండేవి. కాబట్టి ప్రభుత్వాధికారులు మూడు ఒకే వ్యక్తి చేతిలో కేంద్రీకృతం అయి ఉండేది. అందువల్ల వ్యక్తి స్వేచ్ఛకు తీవ్రమైన భంగం కలుగుతుంది. కాబట్టి మూడు అధికారాలను వేర్వేరుగా ఉంచాలని అనే వాదన మాంటేస్క్యూ బలపరిచాడు.మాంటేస్క్యూ సిద్ధాంత వివరణ ప్రభుత్వాధికారాలను శాసన కార్యనిర్వాహక న్యాయాధికారులు మూడు ఒకే వ్యక్తి చేతిలోఉండకూడదు. అలా ఉన్నట్లయితే వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుంది. తద్వారా వ్యక్తి తన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోలేడు. కాబట్టి ఈ మూడు అధికారాలను మూడు సంస్థలు నిర్వహించాలి.

**సిద్ధాంతంలోని ముఖ్యాంశాలు**

1. వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షించబడాలంటే ప్రభుత్వాధికారులు మూడు ఒక వ్యక్తి చేతిలో ఉండకూడదు.
2. వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షణ కొరకు ప్రభుత్వ అధికారాలు మూడింటిని భిన్న వ్యక్తులకు గానీ భిన్న సంస్థలకు గానీ అప్పగించాలి.
3. ప్రభుత్వ రంగాలను విభజించి అవి స్వతంత్రంగా వ్యవహరించారంటే వాటికి సంపూర్ణ అధికారాలు ఇవ్వాలి. తద్వారా వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షించబడుతుంది.
4. అధికార కేంద్రీకరణ అనే నిరంకుశత్వానికి అధికార దుర్వినియోగానికి దారి తీస్తుంది. కాబట్టి వాటిని విభజించాలి.
5. వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షణకు అధికారులు తప్పనిసరిగా విభజించాలి.

**అధికార విభజన సిద్ధాంతం ప్రయోజనాలు**

మాంటేస్క్యూ ప్రతిపాదించిన అధికార విభజన సిద్ధాంతాన్ని అమలు పరిచినట్లయితే ఈ దిగువ తెలియజేసిన ప్రయోజనాలు కలవు.అవి




1. **వ్యక్తి స్వేచ్ఛకు పరిరక్షణ**

మూడు ప్రభుత్వ శాఖలు అధికారాలను వేరు చేయటం వల్లఏ ఒక్క ప్రభుత్వ శాఖ నిరంకుశంగా వ్యవహరించదు. అందువల్ల వ్యక్తి స్వేచ్ఛకు సంపూర్ణమైన పరిరక్షణ ఉంటుంది.

2. **ప్రభుత్వ అధికారులపై నియంత్రణ**

అదుపులేని అధికారం ఎంతటి వారినైనా అవినీతి పరుడని చేస్తుంది. కావున అధికారాల పై పరిమితులు అవసరం. అధికార విభజన పద్ధతి అమలు జరిగితే ప్రభుత్వ రంగాలు ఒకదానిపై ఒకటి నియంత్రణ జరిగి తమ అధికార పరిధిని అతిక్రమించకుండా పనిచేస్తాయి.

3. **ప్రభుత్వ శాఖల అన్నింటికీ గుర్తింపు**

ఈ సిద్ధాంతాన్ని అనుసరించి ప్రతి ప్రభుత్వ శాఖ అధికారాలు వేరుగా ఉంటాయి. అందువల్ల ప్రతి దానికి విశిష్టమైన గుర్తింపు లభిస్తుంది. అంతే గాక అవి తమ పరిధిలో వ్యవహరించడం వల్ల తమ నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంపొందించు కుంటాయి.

4. **న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి**

అధికార విభజన సిద్ధాంతం వల్ల న్యాయశాఖ స్వతంత్రత ఉంటుంది. రాజ్యంలో ప్రజల స్వేచ్ఛకు రక్షణ కలగాలంటే న్యాయశాఖకు స్వతంత్రత అవసరం. కాబట్టి ఈ సిద్ధాంతం వల్ల వ్యక్తికి, స్వేచ్ఛకు గ్యారంటీ ఇవ్వబడుతుంది.


# UNIT II – ఏక సభ (UNICAMERALISM) విధానము ప్రయోజనాలు లోపాలు

## Introduction

శాసన నిర్మాణ శాఖలో ఒకే సభ ఉంటే అది శక్తివంతంగా పని చేయడంతో పాటు కార్యనిర్వాహకశాఖ నియంతృత్వాన్ని అరికట్టడానికి, సామర్థ్యంతో పని చేయడానికి అవకాశాలు ఉంటాయని రాజనీతి వేత్తలు భావించారు. ప్రభుత్వంగాలలో శాసన విభాగము అత్యంత ప్రధానమైనది. శాసన వ్యవస్థను దాని నిర్మాణం ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. ఏక సభ విధానము 2. ద్విసభ విధానం ఏ రాజ్యం లో నైనా కేంద్ర స్థాయిలో గాని, రాష్ట్ర స్థాయిలో గాని శాసన నిర్మాణం కోసం ఒకే శాసన వ్యవస్థ లేదా సభను ఏర్పాటు చేసినట్లయితే అట్టి శాసన వ్యవస్థను "ఏక సభ విధానము" అంటారు. శాసన నిర్మాణ అధికారమంతా ఆ ఒక్క సభకే అప్పగించ బడుతుంది.

గ్రీసు, బల్గేరియా, పోర్చుగల్, ఫిన్ లాండ్ మరియు భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలలో ద్విసభా విధానం అమలులో ఉన్నది. ఈ విధానంలో సభ్యులు ప్రత్యక్ష ఎన్నిక విధానం దేశంలోని ఓటర్ల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. బెంథామ్ ఏక సభా విధానాన్ని బలపరిచాడు. అతని అభిప్రాయం ఎగువ సభ నిరుపయోగమైనది, వ్యర్థ మైంది, నిరర్థకమైంది అయితే ఈ ఏక సభ విధానంలో ప్రయోజనాలు, లోపాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### ఏక సభ విధానము – ప్రయోజనాలు (Merits of Unicamerilism)




### 1. వ్యయం తక్కువ

రెండు సభల నిర్మాణానికి నిర్వహణకు అయ్యే ఖర్చుతో పోల్చినట్లయితే ఈ విధానం ఖర్చు తక్కువ. కాబట్టి ప్రజలపై భారం అంతగా ఉండదు. ఒకే శాసనసభ ఉండటం వల్ల దాని నిర్వహణకు, శాసనసభ్యులు జీత భత్యాలకు, అయ్యే ఖర్చు తక్కువగా ఉంటుంది. ప్రజాధనం అనవసర వ్యవస్థల నిర్వహణకు ఖర్చు చేయటం జరగదు. ఈ విధానంలో అవకాశం ఉండదు.

### 2. శాసనసభ నిర్మాణం సులువు (Easy Formation)

ద్విసభా విధానంతో పోల్చినట్లయితే ఏక సభా విధానంలో శాసన సభ నిర్మాణం సులువైంది. ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించే ఒకే ఒక సభ సభ్యులను ప్రజలు ఎన్నుకోవడం ద్వారా అది ఏర్పడుతుంది. దిగువ సభకు ఎన్నికలు నిర్వహించడం ద్వారా శాసనసభా నిర్మాణం పూర్తి అవుతుంది.

### 3. జాప్యానికి అవకాశం ఉండదు (No Scope for Delay)

ఈ విధానంలో శాసనాలు రూపొందించుటలో అనవసర జాప్యం నివారించబడుతుంది. ఒక బిల్లు చట్టంగా మారడానికి ఒక్కొక్క సభ మూడు పర్యాయాలు చర్చించి ఆ బిల్లును చర్చించి ఆమోదించవలసి ఉంటుంది. ఒక సభ ఆమోదించిన బిల్లును రెండవ సభ తిరస్కరిస్తే సంయుక్త సమావేశంలో దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇది చాలా జాప్యంతో కూడిన పని. అదే ఏక సభ విధానం అయితే త్వరితముగా శాసనములు రూపొందించడానికి అవకాశం ఉంటుంది.

### 4. శాసన నిర్మాణంలో శ్రద్ధ వహిస్తుంది


ద్విసభ విధానంలో రెండు సభలు ఒకదానిపై మరొకటి బాధ్యతలు నెట్టి వేస్తాయి. రెండు సభలు ఏ సభకు ఆ సభ శాసన నిర్మాణాన్ని అలక్ష్యం చేస్తాయి. కానీ ఏక సభ విధానంలో ఈ లోపం కానరాదు. సభ సభ్యులు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడి, ప్రజలకు బాధ్యత వహిస్తూ, రాజ్యాంగబద్ధంగా తమ అధికార, బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. అందువల్ల వారు అత్యంత శ్రద్ధతో తమ శాసన నిర్మాణం విధులు నిర్వర్తిస్తారు.

### 5. రెండవ సభ అభివృద్ధి నిరోధకము

ఏక సభ విధానంలో శాసనసభ, ద్విసభా విధానంలో దిగువ సభ సభ్యులు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. ఫలితంగా వారు ప్రజాభీష్టం మేరకు శాసనాలు రూపొందింప ప్రయత్నిస్తారు. వీరు తమ చర్యలకు ప్రజలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. కానీ విధానంలో సభ సభ్యులు ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ఈ సభ సాధారణంగా ప్రజలతో సంబంధం లేని భూస్వాములు, ధనవంతులు మొదలైన వర్గాల వారితో కూడా ఉంటుంది. అంతేగాక వీరు వయసు మళ్ళిన వారై సాంప్రదాయవాదులై ఉంటారు. అందువల్ల వీరు సాంఘిక ఆర్థిక మార్పులను తలపెట్టినప్పుడు ప్రగతిశీల సంక్షేమ శాసనాలను నిరోధిస్తారు.

### ఏక సభ విధానము – లోపములు

ఏకసభ్య విధానంలో కొన్ని లోపాలు కలవు. అవి




### 1. సమాఖ్య విధానానికి పనికిరాదు

రాజ్యాంగ రీత్యా కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వముల మధ్య అధికార పంపిణీ జరిగిన సమైక్య రాజ్యాలకు ఏక సభ విధానం పనికి రాదు. కేంద్ర శాసన వ్యవస్థలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించుటకు ఈ వ్యవస్థలో వీలుపడదు.

### 2.నియంతృత్వానికి దారి తీస్తుంది

ఈ విధానములు శాసనసభ సభ్యులు ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. వీరు తమ అపరిమితమైన అధికారులు కలవని భావిస్తారు. వీరిని అనాలోచిత, దూకుడు విధానాలను అరికట్టుటకు రెండో సభ లేక పోవడంతో వీరు నియంతృత్వ విధానానికి అవకాశం ఉంటుంది.

### 3. తొందరపాటు నిర్ణయాలకు అవకాశమిస్తుంది

దిగువ సభ సభ్యులు (ద్విసభా విధానములో) ఏక సభ విధానములో శాసనసభ్యులు ప్రజలచే ప్రత్యక్షంగాఎన్నుకోబడతారు. వీరు ఎన్నికల సమయంలో తొందరపాటుతో, అనాలోచితంగా, అసంఖ్యాకముగా వాగ్దానాలు చేస్తారు. అందులో సాధ్యాసాధ్యాలు ఉండవచ్చు. కానీ శాసనసభ్యులు ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను నెరవేర్చాలనే తాపత్రయంతో న్యాయసూత్రాలను, రాజ్యాంగ నిబంధనలను పట్టించుకోకుండా శాసనములు రూపొందించుటకు తొందర పడతారు.

### 4.అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం ఉండదు

రాజకీయాలలో, ఎన్నికలలో రాను రాను కుల, మత, ధన ప్రాబల్యం  అధికం అయ్యాయి. అనేక అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ఈ విధమైన రాజకీయ చదరంగంలో గెలవలేని, ఆసక్తిలేని, విద్యాధికులు పరిపాలనా దక్షులు, కళాకారులు, శాస్త్రవేత్తలు మొదలైన ఉన్నత స్థాయి మేధావి వర్గాల వారు రాజకీయాలకు దూరంగా ఉంటారు. విధానంలో ఈ వర్గాల వారికి ఎగువ సభలో అవకాశం కల్పించవచ్చు. కానీ ఈ ఏక సభ విధానంలో ఈ కోవకు చెందిన మేధావి వర్గాల వారికి అవకాశం కల్పించడం సాధ్యం కాదు.

ఏక సభ విధానంలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ విధానం కొన్ని దేశాలలో మరియు భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో సభ విధానం అమలులో ఉంది అని చెప్పవచ్చును.


# UNIT II –ద్విసభా (BICAMERALISM) విధానం ప్రయోజనాలు, లోపాలు లేదా అనుకూల ప్రతికూల వాదనలు

## Introduction

ప్రభుత్వంగాలలో శాసన శాఖ ముఖ్యమైనది. శాసన శాఖ శాసనాలను తయారు చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ప్రజాస్వామ్య దేశాలలో శాసన శాఖ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖ మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. ఈ శాసన శాఖ అని రెండు రకాలు. ఏ దేశ శాసన శాఖ అయితే ఒకే ఒక్క సభ ఉంటుందో దానిని ఏక సభ విధానం అంటారు. ఒక దేశ శాసనసభలో రెండు సభలు ఉంటే దానిని ద్విసభా విధానం అంటారు. దేశ విధానం మొట్ట మొదట ఇంగ్లాండ్ దేశంలో కొన్ని ఆచారాలు సాంప్రదాయాలు ఫలితంగా ఏర్పడింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్,స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, రష్యా, ఇండియా లాంటి దేశాలలో ప్రస్తుతం ద్విసభా విధానం అమలులో ఉంది. ఇండియాలో విధానం అమలులో ఉంది. అవి రాష్ట్రాల ద్వారా ఎన్నుకోబడిన రాజ్యసభ దీనినే ఎగువ సభ అంటారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన లోక్ సభ దీనిని దిగువ సభ అంటారు. మోడిసన్, Lord Bryce, సర్ హెన్రీ మెయిన్ విధానాన్ని సమర్థించారు. ద్విసభా విధానానికి అనుకూలంగా వాదించారు.

**ప్రయోజనములు:**

వీరి ప్రకారం ఈ దిగువ తెలియజేసిన ప్రయోజనములు ద్విసభ విధానంలో కలవు. అవి



**1.పని భారం తగ్గుతుంది**

ఏక సభ విధానంలో పని అంతా ఒకే సభ నిర్వహించవలసి ఉంటుంది. ప్రజలకు అవసరమైన శాసనాలు తయారు చేసే పని అంతా ఓకే సభ నిర్వహిస్తోంది. కానీ విధానంలో ఈ పనిని రెండు సభలు పంచుకుంటాయి. దీనివల్ల పని ఒత్తిడి తగ్గుతుంది. పరిపాలన సామర్థ్యం పెరుగుతుంది.

**2. దిగువ సభ యొక్క నియంతృత్వాన్ని అరికట్టవచ్చు**

ఏక సభ విధానంలో ఒకే సభ చట్టాలు చేస్తుంది. ఇది నియంతృత్వ ధోరణిని ప్రదర్శించవచ్చు. దీన్ని అరికట్టాలంటే తప్పనిసరిగా ఉండాలి. ఉదాహరణకు భారతదేశంలో లోక్ సభలో ఆమోదించిన బిల్లును ఒక్కొక్కసారి రాజ్య సభ యొక్క పునః పరిశీలనకు పంపించాలి. మరోక సభ ఒక్కసారి దానిని పరిశీలిస్తుందని భయంతో జాగ్రత్తగా వ్యవహరిస్తుంది.

**3. విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం**

సమాజంలో భిన్న వర్గాలకు చెందిన ప్రజలు ఉంటారు. అల్పసంఖ్యాకులు వివిధ రంగాలలో నిపుణులైన వారు ఉంటారు. వారికి ప్రాతినిధ్యం కల్పించ వలసి ఉంటుంది. ఇది ఏక సభ విధానంలో సాధ్యము కాదు. ద్విసభ విధానంలోని సాధ్యం అవుతుంది. ఉదాహరణకు ఇండియాలో వివిధ రంగాలలో 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తాడు. ఈ నియామక విధానం రాష్ట్రాలలో కూడా అమలులో ఉంది. అలాగే ఇంగ్లండ్ లో కూడా బ్రిటిష్ రాణి కొంత మందిని ఎగువ సభకు నామినేట్ చేస్తుంది.

**4. సమాఖ్య రాజ్యాలకు చాలా అవసరం**

చిన్న చిన్న రాజ్యాల కలయిక వల్ల సమైక్య రాజ్యము ఏర్పడింది. ఈ రాజ్యాలకు కొన్ని ప్రయోజనాలు ఉంటాయి. వాటిని కాపాడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అందువలనే సమాఖ్య రాజ్యంలో రెండో సభను ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఉదాహరణకు భారతదేశంలో రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. సమాఖ్య రాజ్యమైన అమెరికాలో కూడా రెండు సభలు అమలులో ఉన్నాయి.

**5. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది**


ద్విసభ విధానం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ విధానంలో అయితే మారుతున్న ప్రజల యొక్క అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ విధానంలో దిగువ సభ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది. ఎందుకంటే ఇది ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతుంది. సభ్యులు ఎల్లప్పుడు ప్రజా సమస్యల గురించి ఆలోచిస్తూ వాటికి పరిష్కార మార్గాలను కనుగొనటానికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. వీరికి ప్రజలతో నిత్య సంబంధాలు ఉంటాయి. కనుక ద్విసభా విధానం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది.

### 6. కచ్చితమైన చట్టాలను చేయవచ్చు

చట్ట నిర్మాణంలో ఏక సభ విధానంలోని లోపాలను ఇది నివారిస్తుంది. ఒకే సభ ఉన్నప్పుడు అది తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. రెండో సభ ఉన్నప్పుడు మొదటి సభ చేసిన చట్టాలను ఒకసారి పరిశీలిస్తుంది. అందువల్ల ద్విసభా విధానం లో నిర్మాణం కచ్చితంగా ఉంటుంది.

### లోపాలు లేదా ప్రతికూల వాదనలు

జెర్నీ బెంథామ్,H.J Laski మొదలైన శాస్త్రవేత్తలు ద్విసభ విధానాన్ని ఈ క్రింది విధంగా విమర్శించారు.




### 1. అనవసరమైనది

రెండో సభ ఖర్చుతో కూడుకున్నది, అనవసరమైనది, కాలయాపన జరుగుతుంది అని విమర్శకులు యొక్క అభిప్రాయం. ఒక సభ చేసిన చట్టాలు తిరిగి రెండవసారి పంపించడం వలన ఒక్కొక్కసారి కొన్ని అనిశ్చిత పరిస్థితులు ఏర్పడవచ్చు. అందువల్ల ఇది నిరుపయోగమైనదని చాలా మంది అభిప్రాయం.

### 2. బాధ్యత విభజన

ద్విసభా విధానంలో రెండు సభలకు సమాన అవకాశాలు ఉంటాయి. కాబట్టి బాధ్యత కూడా విభజితమై ఉంటుంది. ఒక సభ కు చెందిన సభ్యులు ఒక బిల్లుపై చర్చను అసంపూర్తిగా బాధ్యతా రాహిత్యంగా చేస్తారు. దీనికి కారణం మరొక సభ చర్చిస్తుంది. అనే బాధ్యతా రాహిత్యము దీని వల్ల బాధ్యతల విభజన జరిగి పరిపాలనా అసమర్ధతకు దారితీస్తుంది.

### 3. అధిక వ్యయం

ద్విసభ విధానంలో రెండు సభలు ఉంటాయి. కాబట్టి వాటిని నిర్వహించుటకు అధిక ఖర్చుతో కూడిన పని. పార్లమెంటు సభ్యులకు జీతభత్యాలు ఇతర సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఇది అనవసరమైన వ్యయం. ఉదాహరణకు భారతదేశంలో

పార్లమెంట్ సభ్యులకు నెలకు ఇంచు మించు 2 లక్షల 70 వేల రూపాయలు ఒక్కొక్కరికి జీతభత్యాలు ఇతర రూపములో చెల్లిస్తారు. ఇది అంతా ప్రజా ధనం అందుకే రాష్ట్రాల్లో సభను రద్దు చేయడం జరిగింది.

### 4. ప్రజాస్వామ్య వ్యతిరేకం

ద్విసభా విధానం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని కొందరు విమర్శకులు అభిప్రాయం. దిగువ సభ సభ్యులను ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడతారు. వీరు ప్రజలకు బాధ్యత వహించరు. అధికారంలో ఉన్న పార్టీ తమ పార్టీకి చెందిన వారిని ఎగువ సభకు నామినేట్ చేయడం వల్ల అధికార దుర్వినియోగానికి పాల్పడుతుంది. కాబట్టి ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అని చాలా మంది అభిప్రాయం.

### 5. ఓడిపోయిన వారికి రాజకీయ ఆశ్రమం

ద్విసభకు పోటీ చేసి ఓడిపోయిన వారిని ఎగువ సభకు నామినేట్ చేయడం జరుగుతుంది. ప్రజలు తిరస్కరించిన వారిని తిరిగి ఎగువ సభకు నామినేట్ చేయుట మంచిది కాదు అని విమర్శకుల అభిప్రాయం. భారతదేశంలో లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయిన వారిని తిరిగి రాజ్యసభకు పోటీ చేయుట మనం గమనిస్తున్నాం. ఉదాహరణకు దేవెగౌడ ప్రధానిగా పదవిని చేపట్టినప్పుడు ఉభయ సభలలో దేనిలోనూ సభ్యుడు కాదు.లోక్ సభకు పోటీ చేస్తే ప్రతికూల ఫలితాలు ఉంటాయి. అనే ఉద్దేశంతో రాజ్యసభకు నామినేట్ చేయడం జరిగింది.

### 6. అనవసర కాలయాపన

రెండు సభలు ఉండటం వలన ఎగువ సభలో దేని నైతే చర్చించారో దానిని తిరిగి దిగువ సభ చర్చిస్తుంది. దీని వల్ల సమయం వృధా అవుతుంది. తప్ప అదనపు ప్రయోజనం ఏమి ఉండదు. విధానం వలన కాలయాపన జరుగుతుంది.

### ముగింపు

ద్విసభా విధానంలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ప్రయోజనాలు ఎక్కువ. ఒక విషయమును ఒకరు కన్నా ఎక్కువ మంది చర్చించినప్పుడు దానిలో లోపాలు తెలుస్తాయి. అందుకే ద్విసభా విధానం బిల్లులను చర్చించుట ఆమోదించుట ప్రజాభిప్రాయం తగినట్లుగా వ్యవహరిస్తుంది

# UNIT II – EXECUTIVE TYPES POWERS AND FUNCTIONS

# (కార్యనిర్వాహక శాఖ రకాలు అధికారాలు విధులు)

## Introduction

ఆధునిక రాజ్యంలో కార్యనిర్వాహక శాఖ అత్యంత కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. శాసన నిర్మాణ శాఖ తర్వాత దీని ప్రాధాన్యత ప్రజాస్వామ్య రాజ్యాలలో గుర్తింపు పొందింది. ఎందుకంటే శాసన నిర్మాణ శాఖ చట్టాల రూపంలో రాజ్యం లేక ప్రజల సంకల్పాన్ని ప్రకటించి, ఆ సంకల్పాన్ని అమలుపరిచే ఉపకరణంగా కార్యనిర్వాహక శాఖ ఉపయోగపడుతుంది. కొందరు దీనిని పాలకవర్గం అని పిలుస్తారు. కొందరు కార్యనిర్వాహకవర్గం అన్న పదాన్ని పరిమిత అర్థంలో ఉపయోగించగా, మరికొందరు ఆ పదాన్ని విస్తృతంగా ఉపయోగించారు. విస్తృతార్థంలో ఉపయోగించినప్పుడు శాసనాన్ని అమలుపరచడం ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఉద్యోగులందరినీ సమిష్టిగా కార్యనిర్వాహకవర్గం అంటారు. పరిమితార్థంలో లో ఉపయోగించినప్పుడు కార్యనిర్వాహక వర్గం అనగా కార్యనిర్వాహక వర్గాధిపతి, మంత్రిమండలి కలిపి నిర్వాహక వర్గంగా చెప్పవచ్చు.

గార్నర్ అభిప్రాయంలో "శాసన రూపంలో శాసనసభ ద్వారా వ్యక్తమైన రాజకీయ అభిప్రాయాన్ని అమలు పరచడంలో ఉపకరించే అన్ని సంస్థలు, వ్యక్తుల సమూహమే కార్యనిర్వాహకవర్గం అయితే రాజనీతిశాస్త్రం రూఢీ పొందిన రీతిలో కార్య నిర్వాహక శాఖ కేవలం రాజ్యాధినేతను, అతని మంత్రిమండలి మాత్రమే సూచిస్తుంది.

### కార్యనిర్వాహక వర్గం లోని రకములు

ప్రపంచ దేశాలన్నింటిలో కార్య నిర్వాహక వర్గం ఒక స్వరూప స్వభావములు ఒకే విధంగా ఉండవు. కార్యనిర్వాహక వర్గం లోని రకములను ఈ క్రింది విధంగా ఉన్నాయి. అవి

- నామమాత్రపు – వాస్తవ కార్యనిర్వాహకవర్గం
- ఏకసభ్య కార్యవర్గం
- బహు సభ్య కార్యనిర్వాహకవర్గము
- పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గం
- అధ్యక్ష కార్యనిర్వాహక వర్గం

### 1. నామమాత్రపు – వాస్తవ కార్యనిర్వాహకవర్గం

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో రెండు కార్యనిర్వాహక వర్గాలు ఉంటాయి. అవి ఒకటి నామమాత్రపు కార్యనిర్వాహకవర్గం రెండు వాస్తవ కార్యనిర్వాహకవర్గం. ఈ విధానంలో రాజ్యాధినేత కేవలం నామమాత్రపు అధికారాలు కలిగి ఉంటాడు. వాస్తవ అధికారాలు ప్రధానమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి చలాయిస్తుంది. ఉదాహరణకు భారతదేశం రాష్ట్రపతి నామమాత్రపు కార్యనిర్వహణాధికారి. ప్రధానమంత్రి వాస్తవ కార్యనిర్వాహణాధికారి.

### 2. ఏకసభ్య కార్యవర్గం (Single Executive)

ఏకసభ్య కార్యవర్గం విధానంలో పాలనాధికారం అంతయు ఒకే వ్యక్తి చేతిలో కేంద్రీకృతమై ఉంటుంది. ఈ విధానంలో కార్యనిర్వహణాధికారి రాజ్యాంగ రీత్యా తనకు సంక్రమించిన అధికారం అంతటిని ఒక్కడే చెలాయిస్తాడు. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు.

### 3. బహు సభ్య కార్యనిర్వాహకవర్గము (Plural Executive)

బహు సభ్య కార్యనిర్వాహకవర్గం విధానంలో పాలనాధికారం ఒకరి కంటే ఎక్కువ మంది సభ్యులు గల బృందం లేక మంత్రిమండలి చేతిలో ఉంటుంది. బహుశా వర్గంలోని సభ్యులలో ని ఎవరికీ ప్రత్యేక అధికారాలు గాని, హోదా గాని కల్పించబడదు. ఉదాహరణకు స్విట్జర్లాండ్ లోని ఫెడరల్ కౌన్సిల్ 7 సభ్యులు ఉంటారు.

### 4. పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గం


పార్లమెంటరీ కార్యనిర్వాహక వర్గ విధానంలో కార్యవర్గం పార్లమెంట్ సభలోని మెజార్టీ పార్టీ నుంచి ఏర్పడుతుంది. పార్లమెంట్ దిగువ సభ కు మంత్రిమండలి వ్యక్తిగతంగానూ సమిష్టిగా బాధ్యత వహిస్తుంది. ఈ విధానంలో ప్రధానమంత్రి నాయకత్వంలో మంత్రి మండలి అధికారాలు చెలాయిస్తుంది. ఈ తరహా ప్రభుత్వాన్ని మంత్రివర్గ ప్రభుత్వమని, ప్రధాన మంత్రిత్వ ప్రభుత్వం అని కూడా వ్యవహరిస్తారు. పార్లమెంటు దిగువ సభలో ఉన్నంత వరకు మంత్రి మండలి పరిధిలో ఉంటుంది. పార్లమెంట్ రద్దు చేసి తిరిగి ఎన్నికలు జరిపించమని రాజ్యాధిపతి కొరకు ప్రధానమంత్రికి ఉంటుంది. బ్రిటన్, ఇండియా, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, స్వీడన్ మొదలైన దేశాల్లో ఈ పద్ధతి అమలులో ఉంది.

### 5. అధ్యక్ష కార్యనిర్వాహక వర్గం

ఈ విధానంలో కార్యనిర్వాహక వర్గం శాసనసభకు బాధ్యత వహించకుండా స్వతంత్రంగా ఉంటుంది. వాస్తవ కార్యనిర్వాహణ అధికారము అంతా అధ్యక్షుని చేతిలో ఉంటుంది. మంత్రులు లేదా కార్యదర్శులు అధ్యక్షుడికి పూర్తిగా బాధ్యత వహిస్తారు. శాసనసభ్యులపై రాజ్యాధినేత కార్యదర్శులు ఆధారపడరు. అధ్యక్షుడు ఎన్నిక నిర్ణీత పదవీ కాలానికి ఎన్నిగణం వంటి ప్రత్యేక సంస్థ ద్వారా ఎన్నిక అవుతాడు. అతని పదవీకాలం రాజ్యాంగ చట్టం ద్వారా పరీక్షించడం జరుగుతుంది. ఇలాంటి వ్యవస్థ అమెరికా, బ్రెజిల్, లాటిన్ అమెరికా దేశాలలో అమలులో ఉంది.

### కార్యనిర్వాహక వర్గం అధికారాలు విధులు

ప్రభుత్వ శాఖలలోకార్యనిర్వాహక శాఖ అతి ప్రధానమైనది. కారణాల శాఖకు రెండు సార్లు చెప్పడం పరిపాటి విస్తృతమైన అర్థంలో అధిపతి మొదలు సామాన్య ఉద్యోగులు అందులో చేరి ఉంటారు. శాసనాలను అమలు చేయటం కార్యనిర్వాహక శాఖ ప్రధాన విధి.




### 1. శాసనాల అమలు

శాసనసభలో రూపొందించిన శాసనాలను సమర్థవంతంగా అమలు చేయడమే కార్యనిర్వాహక శాఖ యొక్క ప్రధాన విధి.

### 2. ఆంతరంగిక పాలన శాంతి భద్రతలు

దేశ ఆంతరంగిక పాలనా బాధ్యత కార్యనిర్వాహక శాఖదే. ఇది దేశంలో సుస్థిర శాంతి భద్రతలను కాపాడుతుంది. పోలీసు, గూఢచారి సహకారంతో శాంతిభద్రతలను పరిరక్షిస్తుంది. ప్రభుత్వ శాసనాలను న్యాయ స్థానాల తీర్పులను ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా కార్యనిర్వాహక శాఖ ప్రజా సంక్షేమాన్ని పెంపొందిస్తుంది.

### 3. రక్షణ విదేశీ వ్యవహారాలు

జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన విదేశీ విధానాలను రూపొందించి కార్యనిర్వాహక శాఖ విదేశీ వ్యవహారాలను నిర్వహిస్తుంది. విదేశాలతో అవసరమైన సందులను, ఒడంబడికలను చేసుకుంటుంది. అలాగే దేశ ప్రాదేశిక సమగ్రతను. స్వాతంత్ర్యాన్ని విదేశీ దాడుల నుండి రక్షించే బాధ్యత కూడా కార్యనిర్వాహక శాఖదే. అందుకు సైనిక,నావికా, విమాన దళాలను పోషిస్తుంది.

### 4. ఆర్థిక విధులు

కార్యనిర్వాహక శాఖ కొన్ని ఆర్థిక బిల్లులను కూడా నిర్వహిస్తుంది. బడ్జెట్ ను తయారు చేస్తుంది. దానిసిఫార్సు లేనిదే కొత్త పనులను విధించే వీలులేదు. కార్యనిర్వాహక శాఖ పన్నులను వసూలు చేసి ఆ ధనాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగిస్తుంది. దేశ ఆర్థిక వ్యవహారాలపై కార్యనిర్వాహక శాఖ పూర్తి అజమాయిషీ కలిగి ఉంటుంది.

### 5. శాసన నిర్మాణ విధులు

కార్యనిర్వాహక శాఖ కొన్ని నిధులను కూడా నిర్వహిస్తుంది. శాసనసభను సమావేశపరచుటకు వాయిదా వేయటం లేదా రద్దు చేయుటకు పార్లమెంటరీ దేశాల అధినేతలకు అధికారం ఉంది. కార్యనిర్వాహక శాఖ శాసనసభలకు నాయకత్వం వహిస్తుంది. మంత్రి మండలి సభ్యులు శాసన సభలో బిల్లు ప్రతిపాదిస్తారు. వాటిని ఆమోదింప చేసి శాసనాలు తయారు చేయడం ద్వారా కార్యనిర్వాహక శాఖ పూర్తి బాధ్యతలను నిర్వహిస్తుంది.

### 6. న్యాయ సంబంధమైన విధులు

కార్యనిర్వాహక శాఖ కొన్ని న్యాయ సంబంధమైన విధులను కూడా నిర్వర్తిస్తుంది.రాజ్యాధినేతలను న్యాయమూర్తులను నియమించుట గాక నేరస్థులకు క్షమించే అధికారం కూడా ఉంది. అమెరికాలో క్షమాభిక్ష ప్రసాదించే అధికారము అధ్యక్షుడికి, ఇండియాలో రాష్ట్రపతికి కలదు.

### 7. ఇతర విధులు

పైన వివరించిన విధులను కార్యనిర్వాహకవర్గం ప్రధాన విధులు భావిస్తారు. ఇవి కాక ప్రజలకు విద్యా సౌకర్యాలను సమకూర్చటం, రవాణా, సమాచార వసతులను ను విస్తృతంగా అందించడం, వ్యాపార వాణిజ్యాలు పెంపొందింప చేయడం, శాంతి భద్రతల సంరక్షణ మొదలైన ఇతర అనేక విధులు కూడా కార్యనిర్వాహక వర్గం నిర్వహించాల్సి ఉంటుంది.

వాస్తవానికి ప్రభుత్వంలో కార్యనిర్వాహక విధులు అవి ఇవి అని కచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. ఈ విధంగా కార్యనిర్వాహక వర్గ ప్రాముఖ్యత పెరిగిపోతున్నది. భవిష్యత్తులో కార్యనిర్వాహక వర్గం ప్రభుత్వ పరిపాలన శాఖ అధికారాలు విధులు మరింతగా విస్తరించే అవకాశం కూడా ఉంది.


# UNIT II – న్యాయ శాఖ అధికారాలు విధులు

## Introduction

ప్రభుత్వాంగాలలో న్యాయశాఖ అత్యంత ప్రధానమైనది. న్యాయపాలన, వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించడం న్యాయ శాఖ ప్రధాన విధులు. దేశంలో న్యాయ శాఖ పని చేసే విధానమే ఆ దేశ పరిపాలన సౌష్టవాన్ని కొలిచే కొలబద్ద. "ఎటువంటి పక్షపాతానికి స్థానం ఇవ్వకుండా ప్రజలకు న్యాయ నిర్ణయం ప్రభుత్వం ఉన్నతి ఆధారపడి ఉంటుంది" అని Lord Bryce పేర్కొన్నాడు. న్యాయపాలన లాగానే న్యాయశాఖ అనేక ఇతర విధులను కూడా నిర్వహిస్తుంది.

**న్యాయశాఖ విధులు**

న్యాయశాఖ ఈ క్రింది ప్రధాన విధులు నిర్వర్తిస్తుంది. అవి



**1న్యాయ పాలన**

న్యాయ పాలన న్యాయశాఖ ప్రాథమిక విధి. వ్యక్తుల మధ్య, వ్యక్తికి ప్రభుత్వాన్ని మధ్య సంబంధించిన వివాదాలను న్యాయశాఖ పరిష్కరిస్తుంది. ఇది శాంతి భద్రతల సంస్థాపనకు, నిందితులకు శిక్షించుటకు తోడ్పడుతుంది. వివాదానికి సంబంధించిన వాస్తవాలను నిష్పక్షపాతంగా విచారించి న్యాయం చేస్తుంది.

**2. రాజ్యాంగ సంరక్షణ**

న్యాయశాఖ రాజ్యాంగానికి సంరక్షణ కర్తగా వ్యవహరిస్తుంది. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానిస్తోంది. రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని కాపాడుతుంది. రాజ్య సంబంధమైన వివాదాలను పరిష్కరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం చేసే శాసనాలకు తీర్పు చెబుతుంది.

**3. ప్రజల హక్కులను రక్షించుట**

న్యాయశాఖ ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతుంది. ఇరుగు పొరుగు వ్యక్తుల వల్ల గాని ప్రభుత్వ చర్యల వల్ల గానీ తమ హక్కులకు భంగం మరియు వాటిల్లినప్పుడు పౌరుడు న్యాయస్థానాల రక్షణ పొందవచ్చు. న్యాయ స్థానము ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వ శాసనాలు చెల్లదని తీర్పు చెబుతుంది. ఈ విధంగా న్యాయశాఖ పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుతుంది.

**4. న్యాయ శాసనాలు చేయుట**

న్యాయ సూత్రాలను వ్యాఖ్యానించినట్లు న్యాయస్థానాలు కొన్ని న్యాయసూత్రాలను రూపొందిస్తాయి. కొన్ని సందర్భాలలో న్యాయమూర్తులు వారి ధర్మబుద్ధి, సమతకు తోచిన రీతిగా తీర్పులు చెప్పవలసి వస్తుంది. సందర్భాలలో న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు ముందు తరాల వారికి మార్గదర్శకాలుగా ఉంటాయి. అందువలన వీటిని న్యాయమూర్తుల శాసనాలు అంటారు. న్యాయమూర్తుల న్యాయ నిర్ణేతలు గానే కాక న్యాయాన్ని వ్యాఖ్యనం చేసి శాసన నిర్మాతలుగా అయ్యారు అని గిల్ క్రిస్ట్ పేర్కొన్నాడు.

**5. సమైక్యతను రక్షించుట**

సమైక్య రాజ్యాలలో న్యాయ శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. సమైక్య రాజ్యాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం విధించిన పరిధిలోని వ్యవహరించినట్లు చూసే బాధ్యత న్యాయశాఖదే. న్యాయ శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంభవించే వివాదాలను పరిష్కరిస్తూ సమాఖ్య వ్యవస్థను సంరక్షిస్తుంది.

**6. సలహా పూర్వక విధులు**

కొన్ని దేశాలలో ముఖ్యంగా ఇండియాలో న్యాయ శాఖ సలహా పూర్వక విధులను నిర్వర్తిస్తుంది. రాజ్యాంగ సంబంధమైన న్యాయ సంబంధమైన విషయాలలో దేశ అధ్యక్షుడు లేదా పార్లమెంట్ కోరినప్పుడు న్యాయశాఖ సలహాలు ఇస్తుంది. అయితే ఇచ్చిన సలహాలు పాటించాలని లేదు అమెరికా, కెనడాలలో సుప్రీంకోర్టు యొక్క విధులు లేవు.

### 7. న్యాయ సమీక్ష

శాసనసభ రూపొందించిన శాసనాలు రాజ్యాంగ సూత్రాలకు భిన్నముగా ఉన్నట్లు అయితే అట్టి శాసనములను చెల్లవని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించే అధికారము న్యాయశాఖకు ఉంటుంది. న్యాయస్థానము ఇటువంటి ప్రత్యేక అధికారమును న్యాయ సమీక్ష అధికారం అంటారు. అమెరికాలో 1903 లో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్షల్ ఈ న్యాయ సమీక్ష అధికారాన్ని ప్రవేశపెట్టాడు.ఈ అధికారం బ్రిటన్ న్యాయస్థానానికి లేదు.

### ప్రజాస్వామ్య రాజ్యం లో న్యాయశాఖ పాత్ర

ప్రజాస్వామ్య రాజ్యంలో న్యాయశాఖ ప్రాధాన్యం మరీ ఎక్కువ. ప్రజా సంక్షేమం పేరిట జరిగే శాసనాలు ఎంత వరకు న్యాయసమ్మతం గాను రాజ్యాంగ బద్ధంగా ఉన్నయో పరిరక్షించుకోవాల్సిన అవసరం అనుక్షణం న్యాయశాఖకు ఉంటుంది.

అత్యధిక సంఖ్యాక రాజకీయ పక్షంగా అవతరించిన పాలకవర్గం అధికారాన్ని చేజిక్కించుకుని రాజకీయ ప్రత్యర్థులను సామాన్య పౌరులను, తమకు అనుకూలంగా మలచుకోవడానికి, అట్లా లొంగని వారిని, నిర్బంధించటానికి, వేధింపు చర్యలకు గురి చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో వ్యక్తి స్వేచ్ఛ, వ్యవస్థ నశించే ప్రమాదం ఉంది. కాబట్టి పౌర స్వేచ్ఛలను, ప్రజాస్వామ్య సంస్థల ఉనికిని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంలో న్యాయశాఖ కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది.

# UNIT II – న్యాయ సమీక్ష అధికారం

## Introduction

న్యాయశాఖ గల ప్రత్యేకమైన అధికారాన్ని న్యాయ సమీక్ష అధికారం అంటారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలి రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని సద్వినియోగం చేస్తూ బాధ్యతా యుతంగా తన విధులను నిర్వర్తించాలి. అయితే కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం ఆ విధంగా వ్యవహరించకుంటే రాజ్యాంగ పరిమితులను అతిక్రమించి వ్యవహరించే ప్రమాదం ఉంది.ఇటువంటి సమయంలో న్యాయశాఖ జోక్యం చేసుకుంటుంది.

### న్యాయ సమీక్ష అధికారం అర్థం

దేశంలో అన్ని చట్టాలు కన్నా రాజ్యాంగ చట్టం అత్యున్నతమైనది. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించి పరిరక్షించడానికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖ అవసరం. శాసనసభ చేసిన శాసనాలు యొక్క రాజ్యాంగ బద్ధతను పరిశీలన చేసి ఒకవేళ అవి రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టివేసే అధికారం న్యాయశాఖ కలదు. దీనిని న్యాయ సమీక్ష అధికారం అంటారు.

1803 వ సంవత్సరంలో అప్పటి అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్షల్ మాడిసన్ Vs మార్బ్యారీ కేసులో తీర్పును చెబుతూ న్యాయ సమీక్ష అనే పదాన్ని మొట్టమొదటి సారిగా ఉపయోగించాడు. భారత రాజ్యాంగ నిర్మాతలు అమెరికా రాజ్యాంగం నుండి న్యాయ సమీక్ష పదాన్ని గ్రహించటం జరిగింది. అమెరికా ఇండియాలో న్యాయ సమీక్ష అధికారం ఉన్నది. ఇంగ్లాండ్లో న్యాయ సమీక్ష అధికారం లేదు.

న్యాయ సమీక్ష అధికారం వలన ఈ దిగువ తెలియజేసిన **ప్రయోజనాలు** కలవు అవి

- పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తుంది.
- సమైక్య రాజ్యాంగంను పరిరక్షిస్తుంది.
- న్యాయ సమీక్ష అధికారం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని అతిక్రమించ కుండా చూస్తుంది.
- రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుతుంది.

**దోషాలు**

- కొన్ని సందర్భాల్లో శాసనసభ నిర్ణయాలను న్యాయశాఖా కొట్టి వేయడం వలన న్యాయ శాఖదే పై చెయ్యి అవుతుంది ఇది తప్పు.
- న్యాయమూర్తులు కొన్ని సమయాలలో చట్టంలోని ప్రతి అంశాన్ని పరిశీలిస్తారు అందువల్ల ప్రజా సంక్షేమం దెబ్బతినే అవకాశం ఉంది.

న్యాయ సమీక్షలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు చాలా అవసరం.

# UNIT III – FORMS OF GOVERNMENT (ప్రభుత్వరూపాలు): ఏక కేంద్ర ప్రభుత్వం యొక్క గుణ దోషాలు (OR) ప్రయోజనాలు లోపాలు

## Introduction

ఆధునిక ప్రభుత్వాలలో సమాఖ్య మరియు కేంద్ర ప్రభుత్వాలుగా వర్గీకరించవచ్చు.అవి అధికార పంపిణీ ఆధారంగా నిర్ణయించబడతాయి. అలా కాకుండా అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకృతమై ఉన్నట్లయితే దానిని ఏక కేంద్ర ప్రభుత్వం అంటారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధులను నిర్వహణ కొరకు అవసరమైన అధికారులు కొరకు కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడవచ్చు.

### ఏక కేంద్ర ప్రభుత్వం అర్థం

ఏక కేంద్ర ప్రభుత్వాన్ని ఆంగ్లంలో యూనిటరీ గవర్నమెంట్(Unitary Government) అంటారు. దీన్ని అర్థం Uni:One (ఒకటి) అని Tary:Power (అధికారం). అనగా ఏక కేంద్ర ప్రభుత్వం అంటే ఒకే ప్రభుత్వం కలిగిన రాజ్యం ఈ పద్ధతి ఇంగ్లాండ్ ఫ్రాన్స్ మొదలైన దేశాల్లో అమల్లో ఉంది.




| ప్రయోజనాలు | లోపాలు |
|---|---|
| **1. బలమైన కేంద్ర ప్రభుత్వం**<br>ఈ విధానంలో రాజ్యాంగ రీత్యా అధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటాయి. అందువలన బలమైన కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతుంది తద్వారా సమర్థవంతమైన పరిపాలన ప్రజలకు అందించబడుతుంది. దేశంలో శాంతి భద్రతలు ఏర్పడటానికి ఇటువంటి బలమైన ప్రభుత్వం ఎంతగానో ఉపయోగపడుతుంది. | **1. కేంద్ర ప్రభుత్వం యొక్క నియంతృత్వం**<br>ఏక కేంద్ర ప్రభుత్వంలో అధికారాన్ని ఒకే కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకరించబడి ఉంటాయి.అందువల్ల కేంద్ర ప్రభుత్వం యొక్క అధికార పరిధి పెరిగి నియంతగా మారే ప్రమాదం ఉంది. |
| **2. తగినంత నిర్ణయాలు**<br>ఈ విధానంలో అధికార విభజన జరగదు పారిపాలనా అధికారాలన్నీ రాజ్యాంగ రీత్యా కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటాయి. దీనితో విధానపరమైన నిర్ణయాలు అన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వమూ తాను తీసుకునే నిర్ణయాలకు సంబంధించి ఎవరినీ సంప్రదించాల్సిన అవసరము లేదు. కాబట్టి నిర్ణయాలు వేగంగా తీసుకోవచ్చు. | **2. కేంద్రంపై పని భారం పెరుగుతుంది**<br>ఈ విధానంలో జాతీయ ప్రాంతీయ స్థానిక పాలనా అంశాలన్నీ ఒకే ప్రభుత్వంలో కేంద్రీకృతం అవడంవల్ల కేంద్ర ప్రభుత్వంపై పనిభారం పెరుగుతుంది. తత్ఫలితంగా పరిపాలనా సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. |
| **3. వ్యయం తక్కువ**<br>ఈ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం మాత్రమే దేశం మొత్తానికి పరిపాలన చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎప్పుడైతే పరిపాలన సంస్థలు దేశంలో తక్కువగా ఉంటాయో అప్పుడు నిర్వహణ వ్యయం కూడా తక్కువగా ఉంటుంది. ఈ విధంగా ఆదా చేయబడిన నిధులను ప్రజల యొక్క సంక్షేమంపై ఖర్చు పెట్టవచ్చు. | **3. స్థానిక సమస్యల నిర్లక్ష్యం**<br>ఏక కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు ఉండవు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం స్థానిక సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి సమయం దొరకదు. ఫలితంగా ప్రాంతీయ స్థానిక సమస్యలు నిర్లక్ష్యం చేయబడతాయి. |
| **4. పరిపాలనలో ఏకరూపత**<br>ఏక కేంద్ర ప్రభుత్వం వల్ల పరిపాలనలో ఏకరూపత కనిపిస్తుంది దేశం మొత్తానికి ఒకే ప్రభుత్వం ఉంటుంది. ఇది | **4. పెద్ద రాజ్యాలకు సరిపడదు**<br>విస్తీర్ణం జనాభా ఎక్కువగా ఉన్న పెద్ద పెద్ద దేశాలకు విభిన్న జాతులు భాషలు సంస్కృతులు గల రాజ్యాలకు ఏక కేంద్ర |

| | |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం ఈ కేంద్ర ప్రభుత్వం ఒకే విధమైన శాసనాలను విధానాలను దేశం మొత్తానికి రూపొందిస్తుంది. అందువలన పరిపాలన ఒకే విధంగా ఉండి ఏకరూపత కనిపిస్తుంది. | రాజ్యం అంతా అనుకూలంగా ఉండదు. |
| **5. జాతీయ సమైక్యత సాధించబడుతుంది**<br>ఈ విధానంలో పౌరులకు ఏక పౌరసత్వం ఇవ్వబడుతుంది. అనగా దేశం మొత్తానికి ఒకే పౌరసత్వం దేశ సమైక్యతకు సమగ్రతకు అనుకూలంగా ఉంటుంది. | **5. పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం తక్కువ**<br>సమైక్య విధానం వల్లే ఏక కేంద్ర ప్రభుత్వ విధానంలో రాష్ట్ర మరియు ప్రాంతీయ ప్రభుత్వాలు లేకపోవడం వల్ల ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం తక్కువగా ఉంటుంది. |
| **6. చిన్న దేశాలకు అనుకూలం**<br>ఈ విధానం జనాభా విస్తీర్ణం తక్కువగా ఉన్న దేశాలకు చక్కగా సరిపడుతుంది | |

ఏక కేంద్ర ప్రభుత్వంలో కొన్ని లోపాలున్నప్పటికీ ఇంగ్లాండ్, ఫ్రాన్స్, బెల్జియం వంటి దేశాల్లో ఈ పద్ధతి చక్కగా పనిచేస్తుంది.

# UNIT III – సమాఖ్య ప్రభుత్వం ప్రయోజనాలు లోపాలు

## Introduction



కొన్ని చిన్న చిన్న రాజ్యాలు తమ యొక్క ఆర్థిక రాజకీయ రక్షణ అవసరాల దృష్ట్యా ఒక బలమైన కేంద్ర ప్రభుత్వం క్రింద తమ సార్వభౌమాధికారాన్ని వదులుకుని ఒక నూతన రాజ్యాలుగా ఆవిర్భవిస్తే దానిని సమాఖ్య రాజ్యం అంటారు. ఒక్కసారి సమాఖ్యలో చేరితే దాని నుండి విడిపోయి హక్కు రాష్ట్రాలకు ఉండదు. సమాఖ్య అనే తెలుగు పదానికి సమానమైన ఆంగ్లపదం Federation, ఈ ఆంగ్ల పదం Foedus అనే లాటిన్ పదం నుండి పుట్టింది.Foedus అనగా ఒప్పందమని అర్థం. సమైక్య రాజ్యం కేంద్ర రాష్ట్రాల మధ్య ఒప్పందం ఫలితంగా ఏర్పడింది.

| ప్రయోజనాలు | లోపాలు |
|---|---|
| **1. కేంద్ర ప్రభుత్వంపై పని భారం తగ్గును**<br><br>ఈ విధానంలో కేంద్ర రాష్ట ప్రభుత్వాల మధ్య రాజ్యాంగ రీత్యా అధికార విభజన జరుగుతుంది. తత్ఫలితంగా స్థానిక ప్రాంతీయ ప్రాధాన్యత కలిగిన అనేక పాలనా అంశాలు స్థానిక రాష్ట ప్రభుత్వాలకు అప్పగించ బడతాయి. జాతీయ అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన పాలనా అంశాలను మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధులు ఉంటాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వంపై పనిభారం తగ్గుతుంది. | **1. అధిక వ్యయం**<br><br>సమాఖ్య వ్యవస్థలో రెండు ప్రభుత్వాలు మరియు స్థానిక ప్రభుత్వాలు ఉంటాయి. వీటి నిర్వహణకు ఎక్కువ ఖర్చు అవుతుంది. దీనంతటిని ప్రభుత్వం భరించవలసి ఉంటుంది. |
| **2. నియంతృత్వాన్ని అరికట్టవచ్చు**<br><br>ఈ విధానంలో అధికారాలు రాజ్యాంగ రీత్యా కేంద్ర రాష్ట ప్రభుత్వాల మధ్య పంపిణీ చేపడతాయి. కేంద్ర రాష్ట్రాలు వాటి వాటి పరిధిలో అధికారాలను చెలాయిస్తాయి. రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అజమాయిషీ ఉండదు. ఈ విధమైన అధికార పంపిణీ అధికార వికేంద్రీకరణ దారితీసి కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణులను అరికడతాయి. | **2. కాలయాపన**<br><br>సమాఖ్య ప్రభుత్వంలో అన్ని స్థాయిలలో ప్రభుత్వాలు ఉంటాయి. కాబట్టి నిర్ణయాలు తీసుకోవడం ఆలస్యం అవుతుంది. కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు రాష్ట ప్రభుత్వాలు కూడా ఆమోదించవలసి ఉంటుంది. ఇటువంటి సందర్భాలలో కాలయాపన జరుగుతుంది. |

### 3. ఆర్థిక రక్షణ ప్రయోజనాలు

చిన్న చిన్న రాజ్యాలు వాటి ఆర్థిక రక్షణ పరమైన ప్రయోజనాల కోసం సమైక్యగా రూపొందుతాయి. సమైక్య వ్యవస్థగా రూపొంది బలమైన రాజ్యాంగం ఏర్పడిన తరువాత రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటాయి. రాష్ట్రాల రక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంటుంది. తద్వారా ఆర్థిక రక్షణ ప్రయోజనాలు సమకూర్చుపడతాయి.

### 4. రాజకీయ చైతన్యం

సమాఖ్య వ్యవస్థలో పరిపాలనలో ప్రజలు భాగస్వాములు అవుతారు.అధికార వికేంద్రీకరణ వల్ల పరిపాలనా ప్రజలకు దగ్గరవుతుంది. స్థానిక ప్రభుత్వాలు స్థానిక సమస్యలను పరిష్కరిస్తాయి. ప్రాంతీయ స్థానిక పరిపాలనలో ప్రజలకు లభించిన అవకాశం రాజకీయ చైతన్యం కలుగచేస్తాయి.

### 5. భిన్నత్వంలో ఏకత్వం

ఈ విధానంలో అనేక జాతులు సంస్కృతులు భాషలు కులాలు మతాలు ప్రాంతాలకు చెందిన ప్రజలు కలిసి మెలిసి జీవిస్తారు. దీనిని భిన్నత్వంలో ఏకత్వం అంటారు. Ex భారతదేశం.

### 6. వసుదైక ప్రభుత్వానికి నమూనా

భవిష్యత్తులో ఎప్పుడైనా ప్రపంచ ప్రభుత్వం ఏర్పడితే దానికి నమూనా సమైక్య ప్రభుత్వం ఉంటుంది H .G.Wells అనే రచయిత వసుదైక ప్రభుత్వ నమూనా ప్రతిపాదించాడు.

### 3. పరిపాలనలో ఏకత్వం దెబ్బతింటుంది

సమాఖ్య రాజ్య వ్యవస్థలో ప్రాంతీయ సమస్యలకు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఒకే పాలన అంశంపై భిన్న రీతులలో చట్టాలు చేయడంవల్ల పాలనలో ఏకత్వం దెబ్బతింటుంది.

### 4. కేంద్ర రాష్ట్రాల మధ్య తగాదాలు

సమైక్య రాజ్య అవస్థలు కేంద్ర రాష్ట్రాల మధ్య తరచుగా తగాదాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందువల్ల రాజ్యాంగ సంక్షోభాలు తలెత్తుతాయి. కేంద్రమూ రాష్ట్రాల యొక్క అధికారాల్లో జోక్యం చేసుకునే ప్రమాదం ఉంది.

### 5. చిన్న రాజ్యాలకు సరిపడదు

సమైక్య వ్యవస్థ విస్తీర్ణంలో జనాభా అధికంగా ఉన్న పెద్ద దేశాలకే గానీ చిన్న చిన్న రాజ్యాలను ఇది సరిపడదు.

సమైక్య రాజ్య వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ అమెరికా, ఇండియాల్లో ఇది ఎంతో చక్కగా పనిచేస్తుంది.

# UNIT III – పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలోని గుణదోషాలు (OR) పార్లమెంటరీ ప్రభుత్వం యొక్క ప్రయోజనాలు లోపాలు

## Introduction

ప్రభుత్వం మూడు శాఖలు పరస్పరం కలిసి పని చేస్తున్నట్లు అయితే దాన్ని పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని అంటారు. కార్యనిర్వాహక వర్గం అయినా ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభచే ఏర్పాటు చేయబడి శాసనసభ నియంత్రణకు లోబడి శాసనసభకు బాధ్యత వహిస్తూ తమ విధులను నిర్వహించే విధానమును పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అంటారు. దీనిలో ప్రధానమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి సర్వాధికారాలు చాలా ఇస్తుంది. కాబట్టి దీనిని కేబినెట్ తరహా ప్రభుత్వాన్ని కూడా అంటారు. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం ఇంగ్లాండ్ ఇండియాలో అమలులో ఉన్నది. ఈ విధానం వల్ల ఈ దిగువ తెలియజేసిన ప్రయోజనాలు కలవు. అవి



| ప్రయోజనాలు | లోపాలు |
|---|---|
| **1. శాసన కార్యనిర్వాహక శాఖల మధ్య సాన్నిహిత్యం**<br><br>పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో మంత్రులు శాసనసభలో సభ్యులు వుంటారు. వీరు పార్లమెంటరీ కార్యకలాపాలలో పాల్గొంటారు. కావున శాసన కార్యనిర్వహణ శాఖల మధ్య సహకారము మరియు సాన్నిహిత్య సంబంధం ఏర్పడుతుంది. | **1. అస్థిర ప్రభుత్వం**<br><br>పార్లమెంటు తరహా ప్రభుత్వంలో ప్రభుత్వం స్థిరంగా ఉండదు దీనికి కారణం మంత్రి మండలి శాసనసభ మద్దతుపై ఆధారపడి ఉండటమే పార్లమెంట్ యొక్క విశ్వాసం పొందినప్పుడు మాత్రమే ప్రభుత్వం అధికారులు ఉంటుంది. అందువల్ల ఈ ప్రభుత్వానికి స్థిరత్వం ఉండదని విమర్శకుల అభిప్రాయం. |
| **2. బాధ్యతాయుతమైన ప్రభుత్వం**<br><br>ఈ పద్ధతులు కార్యనిర్వహణ అధికారాలను చలాయించే మంత్రిమండలి పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది. మంత్రి మండలిపై శాసనసభ నియంత్రణ చేస్తుంది శాసనసభ మంత్రివర్గ నియంత్రణ ధోరణులను నియంత్రిస్తుంది. తత్ఫలితంగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తుంది. | **2. మంత్రి వర్గ నియంతృత్వం**<br><br>ఈ పద్ధతిలో ప్రధానమంత్రి నాయకత్వంలో ఉన్న మంత్రి మండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది. కాబట్టి మంత్రిమండలి నియంతృత్వంగా వ్యవహరించే ప్రమాదం కలదు మెజార్టీ స్థానాలు సాధించిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. కాబట్టి తనకు ఇష్టమైన శాసనాలను ఆమోదింప చేసుకుంటుంది. మంత్రివర్గం ఆధిపత్యాన్ని చలాయిస్తోంది కాబట్టి నియంతృత్వ ధోరణులు ఈ విధానంలో ఎక్కువగా కనిపిస్తాయి. |
| **3. సమర్థవంతమైన పరిపాలన**<br><br>ఈ విధానం ప్రభుత్వాధికారులను అనుభవజ్ఞులైన మంత్రులు నిర్వహిస్తారు విశిష్టమైన వ్యక్తులకు ఈ పద్ధతిలో అవకాశం పడుతుంది. అందువల్ల ఇది సమర్థవంతమైన పరిపాలనను దారితీస్తుంది. | **3. నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుంది**<br><br>పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో మంత్రిమండలి సమిష్టి బాధ్యత సూత్రం ప్రకారం పనిచేస్తుంది. నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అందువల్ల నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుంది. |

| | |
|---|---|
| **4. ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుట సులభం**<br><br>ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ప్రజా వ్యతిరేకంగా వ్యవహరించి నప్పుడు శాసనసభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి ఆమోదించుట ద్వారా మంత్రి మండలిని పదవినుంచి తొలగించవచ్చు. ప్రతిపక్ష పార్టీలు ఏకమై మెజార్టీని కూడబెట్టుకుని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు లేకపోతే మధ్యంతర ఎన్నికలకు వెళ్ళవచ్చు ఈ విధంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సులభం అవుతుంది. | **4. పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత**<br><br>ఈ పద్ధతిలో మంత్రి మండలి సభ్యులందరూ ఒకే పార్టీకి చెందిన వారు ఉంటారు. పార్టీ మరియు ప్రభుత్వానికి తేడా కనిపించదు. అందువల్ల పార్టీ ప్రయోజనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఈ విధానంలో మంత్రులు పార్టీ విధానాలకు కట్టుబడి వ్యవహరించవలసి ఉంటుంది. అందువల్ల పార్టీ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించవలసి ఉంటుంది. |
| **5. రాజకీయ పరిజ్ఞానం**<br><br>ఈ విధానంలో శాసనసభలో వివిధ అంశాలపై జరిగిన చర్చలు పత్రికల ద్వారా ప్రచురింపబడటం వల్ల అధికారమ ప్రతిపక్ష పార్టీలు వాటిని ప్రజలలోనికి తీసుకు వెళ్లి వివరించటం ద్వారా ప్రజలలో రాజకీయ పరిజ్ఞానం పెరుగుతుంది. అలాగే స్థానిక సంస్థలు శాసనసభలకు జరిగే ఎన్నికలు కూడా ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగిస్తాయి. | **5. ఉద్యోగ స్వామ్య ప్రాబల్యం**<br><br>పార్లమెంటరీ ప్రభుత్వ విధానము మంత్రులకు సాంకేతిక పరిజ్ఞానమూ ఉండదు. అందువల్ల ఉద్యోగులపై ఆధారపడి పనిచేస్తారు ఇటువంటి పరిస్థితులలో ఉద్యోగ స్వామ్య ప్రాబల్యం బాగా పెరిగే ప్రమాదం కలదు. |

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఇంగ్లాండ్ మరియు ఇండియాలో సమర్థవంతంగా పనిచేస్తుంది.

# UNIT III – పార్లమెంటరీ, అధ్యక్ష తరహా ప్రభుత్వం యొక్క గుణ దోషాలు

## Introduction

ఒక రాజ్యం కార్యనిర్వాహక వర్గం శాసన శాఖల మధ్య గల సంబంధాన్ని బట్టి పార్లమెంటరీ ప్రభుత్వం అధ్యక్ష తరహా ప్రభుత్వం అని రెండు రకాలుగా విభజిస్తారు.

### పార్లమెంటరీ ప్రభుత్వం

ప్రభుత్వ శాఖలు రెండూ పరస్పరం సహకరించుకుంటూ పని చేసినట్లయితే దానిని పార్లమెంటరీ ప్రభుత్వం అంటారు. దీనిని కేబినెట్ తరహా ప్రభుత్వాన్ని కూడా అంటారు. ఎందువల్ల అంటే దీనిలో ప్రధానమంత్రి నాయకత్వం ఉంటుంది.కార్యనిర్వాహక, శాసనసభకు బాధ్యత వహిస్తుంది. కాబట్టి దీనిని బాధ్యతా యుతమైన ప్రభుత్వం అంటారు Ex:–ఇంగ్లాండ్, ఇండియా.

### అధ్యక్ష తరహా ప్రభుత్వం

కార్యనిర్వాహక వర్గం శాసన శాఖలు ఒక దానిని నియంత్రించుకుంటూ పనిచేసినట్లయితే దానిని అధ్యక్ష తరహా ప్రభుత్వం అంటారు. దీనిలో కార్యనిర్వాహక వర్గం శాసన శాఖకు బాధ్యత వహించదు. కాబట్టి దీనిని బాధ్యతా రహితమైన ప్రభుత్వం అంటారు. దీనిలో అధ్యక్షుడు ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోబడతాడు ఉదాహరణకు అమెరికా

పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి అధ్యక్ష తరహా ప్రభుత్వానికి ఈ క్రింది తెలియజేసిన **భేదాలు** కలవు.





| పార్లమెంటరీ ప్రభుత్వం | అధ్యక్ష తరహా ప్రభుత్వం |
|---|---|
| 1.దీనిలో నామమాత్రపు వాస్తవ కార్యనిర్వాహక వర్గాలు ఉంటాయి. ఉదాహరణకు మనదేశంలో నామమాత్రపు కార్యనిర్వహణాధికారి రాష్ట్రపతి అయితే వాస్తవ కార్యనిర్వహణాధికారి ప్రధానమంత్రి. | 1.ఈ విధానంలో ఏక కార్య నిర్వాహక భాగ వర్గం ఉంటుంది. అది వాస్తవ అధికారాలను చెలాయిస్తుంది. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు. |

| | |
|---|---|
| 2.మంత్రులందరికీ పార్లమెంటులో సభ్యత ఉంటుంది. వీరు పార్లమెంటుకు బాధ్యత వహిస్తారు. | 2.మంత్రులకు శాసనసభలో సభ్యత్వం ఉండదు. వీరు అధ్యక్షునికి మాత్రమే బాధ్యత వహిస్తారు. |
| 3.మంత్రులందరూ ఒకే పార్టీకి చెందిన వారే ఉంటారు. | 3.మంత్రులు ఒకే పార్టీకి చెందిన వారై ఉండనవసరం లేదు. |
| 4.కార్యనిర్వాహక వర్గానికి నిర్ణీతమైన పదవీకాల పరిమితి లేదు. | 4.కార్యనిర్వాహక వర్గానికి నిర్ణీతమైన పదవీకాలం ఉంటుంది. |
| 5.శాసనసభ విశ్వాసాన్ని పొందినంత కాలం మాత్రమే మంత్రి మండలి అధికారంలో ఉంటుంది. | 5.పార్లమెంట్ మహాభియోగ తీర్మానంలో మాత్రమే అధ్యక్షుని తొలగించవచ్చు. |
| 6.శాసనశాఖ కార్యనిర్వాహక శాఖల మధ్య సహకారం ఉంటుంది. | 6.శాసనశాఖ కార్యనిర్వాహక వర్గాల మధ్య సహకారం ఉండకపోవచ్చు. |
| 7.మంత్రి వర్గ నియంతృత్వానికి అవకాశం కలిగింది. | 7.అధ్యక్షుడు నిరంకుశంగా వ్యవహరించి అధికారం కలదు. |
| 8.ప్రభుత్వానికి స్థిరత్వం ఉండదు. తరచుగా ప్రభుత్వాలు మారే అవకాశం కలదు. | 8.ప్రభుత్వానికి స్థిరత్వం ఉంటుంది ప్రభుత్వాలు మారడానికి అవకాశం లేదు. |
| 9.దీర్ఘకాల ప్రణాళికలు చేపట్టడానికి అవకాశం ఉండదు. | 9.దీర్ఘకాల ప్రణాళికలు చేపట్టడానికి అవకాశం ఉంటుంది |
| 10.అత్యవసర పరిస్థితులలో సమర్ధవంతంగా పని చేయలేదు. | 10.అత్యవసర పరిస్థితులలో చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. |

పైన వివరించినవి పార్లమెంట్, అధ్యక్ష తరహా ప్రభుత్వాలు మధ్య గల తేడాలను అయితే ఇవి ఆయా దేశాల పరిస్థితులను బట్టి ఉండవచ్చు.

# UNIT IV – DEMOCRACY (ప్రజాస్వామ్యం):ప్రజాస్వామ్యం అర్థము,నిర్వచనం,లక్షణాలు రకాలు


## Introduction

19 వ శతాబ్దంలో ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందినది. ప్రజాస్వామ్యమును ఆంగ్లం లో Democracy అంటారు. Democracy అను ఆంగ్ల పదము Demos మరియు Cratia అనే రెండు గ్రీకు పదం నుండి ఉద్భవించింది. డెమోక్రస్ అనగా ప్రజలకు గల అధికారము లేక ప్రజా పాలన అని అర్థం. రాజకీయ సార్వభౌమాధికారం కలిగిన ప్రజలు ఈ పద్ధతిని ప్రజాస్వామ్యం అని అంటారు. ప్రపంచంలోనే అత్యధిక దేశాలు ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించి పరిపాలనను కొనసాగిస్తున్నాయి.

**ప్రజాస్వామ్య నిర్వచనములు**

| | |
|---|---|
| Lord Bryce | • "పరిపాలన అధికారము ఒక ప్రత్యేక వర్గంలో కాక చాలా వరకు సంఘంలో ఉన్న వ్యక్తులు అందరిలోనూ ఉండే రాజ్య విధానమే ప్రజాస్వామ్యం." |
| J.S.Mill | • "ప్రజలు నిర్ణీత కాలానికి ఎన్నుకొన్న తమ ప్రతినిధుల ద్వారా పరిపాలన అధికారాన్ని చెలాయించే విధానాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటారు." |
| Abraham Lincoln | • "ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు, నిర్వహించబడే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం". |
| Prof.Seeley | • "ఏ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం కల్పించి పడుతుందో దానిని ప్రజాస్వామ్యం" అంటారు. |

**ప్రజాస్వామ్యం ప్రధాన లక్షణాలు** ప్రజాస్వామ్య యొక్క ప్రధాన లక్షణాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.




### 1. ప్రజా ప్రభుత్వము

ప్రజల చేత ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుటయే ప్రజాస్వామ్య యొక్క ప్రధాన లక్షణము. ప్రజాస్వామ్య రాజ్యాలలో వివిధ స్థాయిలలో ప్రభుత్వములు ప్రజలచే ప్రత్యక్షంగాగాని,పరోక్షంగా గాని ఏర్పాటు చేయబడి నిర్వహించబడుతున్నాయి.ఈ రాజ్యంలో వంశపారంపర్య ఏ స్థాయిలో అవకాశం ఉండదు.

### 2. వయోజన ఓటు హక్కు

దేశంలోని ప్రజలందరికీ కుల, మత, వర్గ, వర్ణ, లింగ భేదాలు లేకుండా నిర్ణీత వయోపరిమితి దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించుట ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క ప్రధాన లక్షణము.

### 3.ఎన్నికలు

ప్రజాస్వామ్య రాజ్యాలలో వివిధ స్థాయిల లోని ప్రభుత్వ పదవులకు, ప్రభుత్వ వ్యవస్థలకు నిర్ణీత సమయాలలో ఎన్నికలు నిర్వహించబడతాయి.

### 4. రాజ్యాంగ ఔన్నత్యాము

లిఖిత రాజ్యాంగము రాజ్యాంగ ఔన్నత్యము ప్రజాస్వామ్య యొక్క మరొక ప్రధాన లక్షణం. ప్రజాస్వామ్య రాజ్యాలలో వివిధ స్థాయిల్లోని ప్రభుత్వాలు రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలకు అనుకూలంగా తమ విధులను అధికార బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుంది.

### 5. ఉన్నత న్యాయ వ్యవస్థ

ప్రజాస్వామ్య రాజ్యాలలో పాలనా రంగంలోని రాజ్యాంగ బద్ధతను, న్యాయ బద్ధతను పరిరక్షించేందుకు న్యాయపాలన నిర్వహణకు రాజ్యాంగబద్ధంగా ఉన్నత స్వతంత్ర న్యాయస్థానం ఏర్పాటు చేయబడతాయి.

### 6. హక్కులు

ఈ రాజ్యాలలో ప్రజలందరికీ స్త్రీ,పురుష, కుల, మత, వర్గ, వర్ణ, జాతి, విచక్షణ లేకుండా పౌర, రాజకీయ హక్కులు కల్పించబడ్డాయి. స్వతంత్ర ఉన్నత న్యాయస్థానం పరిరక్షించబడతాయి.

### 7.ఇతర లక్షణములు

ప్రజాస్వామ్యంలో లక్ష్యాలు కంటే లక్ష్యసాధనకు ఉపయోగించే సాధనాలు ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉంటాయి. ప్రభుత్వము ప్రజాభిప్రాయం పై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ రంగంలో సహనాన్ని న్యాయాన్ని ఆధారం చేసుకుని సహేతుకమైన అంతర్జాతీయ సంబంధాలు ఉంటాయని ఈ సిద్ధాంతం చెబుతుంది. అతివాద జాతీయవాదాన్ని, యుద్ధాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేకిస్తుంది.

### ప్రజాస్వామ్యం లోని రకములు 1. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం2. పరోక్ష ప్రజాస్వామ్యం కలవు

### 1.ప్రత్యక్ష ప్రజాస్వామ్యం

ప్రజలు తమను తామే ప్రత్యక్షముగా పరిపాలించుకొను విధానమును ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అందరు. ఈ విధానంలో పాలితులు మరియు పాలకులు కూడా ప్రజలే. వీరు శాసన నిర్మాతలు మరియు శాసన విధేయులు. ఈ విధానంలో వయోజనులు అందరూ ఒకచోట సమావేశమై తమ సమస్యలను వ్యక్తం చేసుకొని వాటిని గురించి క్షుణ్ణంగా చర్చించి సమస్య పరిష్కారానికి నిర్ణయాలు తీసుకుని ఆ నిర్ణయాలు అమలుపరుచుకుంటారు. అంటే ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో సమస్యలు వ్యక్తం చేసేవారు, చర్చించి నిర్ణయాలు చేసే వారు, ఆ నిర్ణయాలను అమలు పరిచేవారు, ప్రజలే.

ప్రత్యక్ష ప్రజాస్వామ్యం దేశము ప్రజలు ప్రజా నిర్ణయ సేకరణ, చొరవ, పునరాయనము, పబ్లిసిటీ ద్వారా ప్రభుత్వంలో భాగస్వాములగుదురు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రాచీన గ్రీకు నగర రాజ్యలలో(ఏథెన్స్, స్పార్టా) అమలులో ఉండేది. విశాలమైన ఆధునిక రాజ్యాలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం విధానము ఆచరణ సాధ్యం కాదు. ఆధునిక రాజ్యములో స్విట్జర్లాండ్ లో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అమలులో ఉన్నది.

ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ప్రజలు తమను తామే పరిపాలించుకుంటారు. అందువలన ప్రజా సమస్యలు పరిష్కారం ఎక్కువ అవకాశం ఉంటుంది. ప్రజలు తమను తామే పరిపాలించడానికి అవకాశం ఉండటం వల్లన వారిలో రాజకీయ చైతన్యం పెరుగుతుంది. అయితే ఈ విధానంలో పరిపాలన విధానములను రూపొందించుటకు అవసరమైన పాలనా పరమైన, న్యాయ, సాంకేతిక పరమైన పరిజ్ఞానం ప్రజలకు ఉండకపోవచ్చు. ప్రభుత్వ విధానము లన్నింటిని ప్రజలందరి ఆమోదంతో రూపొందించడం సాధ్యం కాదు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం విధానంలోని ప్రధానాంశాలు రెఫరెండమ్, పబ్లిసైట్,రికాల్ వంటివి ఎంతో వ్యయంతో కూడినవి. వీటిని తరచుగా నిర్వహించడం సాధ్యం కాదు.

### 2. పరోక్ష ప్రజాస్వామ్యము

పరోక్ష ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని వారి ద్వారా పరోక్షంగా ప్రభుత్వ వ్యవహారములలో భాగస్వామ్యులగుదురు. ఉదాహరణకు ఇండియా, అమెరికా లాంటి విశాలమైన దేశాలలో రాజ్య వ్యవహారాలలో ప్రజలందరూ ప్రత్యక్షముగా పాల్గొనే అవకాశాలు ఉండవు. అందువలన ఎన్నికల ద్వారా శాసన సభ్యులను ఎన్నుకుని తద్వారా ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంటారు. ప్రపంచంలోని అన్ని రాజ్యాలలో ఈ విధానం అమలు పరచ బడుతుంది.

# UNIT 1V – ప్రజాస్వామ్యం గుణ దోషాలు

## Introduction

ప్రాచీన కాలం నుండి ప్రజాస్వామ్యం ఆయా దేశాల్లో ఉన్నప్పటికీ నియంతృత్వం సైనిక ప్రభుత్వాల వల్ల అది విజయవంతం కాలేకపోయింది.19 వ శతాబ్దంలో ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందినట్లుగా చెబుతున్నప్పటికీ వాస్తవంగా అది రెండవ ప్రపంచ అనంతరం అభివృద్ధి చెందిందనిచెప్పవచ్చు.ప్రజాస్వామ్యం అనే తెలుగు పదానికి సమాన ఆంగ్ల పదం డెమోక్రసీ(Democracy) ఈ Democracy అనే ఆంగ్ల పదం Demos Cratia అనే గ్రీకు పదాల నుండి పుట్టింది. Demos అనగా ప్రజలు Cratia అనగా అధికార అని అర్థం.ప్రజాస్వామ్యం అంటే ప్రజల యొక్క పరిపాలన లేదా అధికారం అని అర్థం.ప్రపంచంలో ఇంచు మించుగా అన్ని దేశాలు ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని వివిధ రచయితలు వివిధ రకాలుగా నిర్వహించారు.

ప్రజాస్వామ్యం ఈ దిగువ తెలియజేసిన సుగుణాలు కలవు అవి

**1.వ్యక్తి యొక్క హక్కులకు భద్రత**

ప్రజాస్వామ్యంలో వ్యక్తి యొక్క హక్కులకు పూర్తి భద్రత ఉంటుంది. అందరికీ సమానత్వ ప్రాతిపదికపై హక్కులు ఉపయోగపడతాయి. హక్కులను అనుభవించిన ద్వారా వ్యక్తి తన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటాడు. తద్వారా వ్యక్తి ఒక గౌరవం పెంపొందించ బడుతుంది. వ్యక్తి హక్కులకు రక్షణ కలిగిస్తుంది.

**2.ప్రజలు ప్రభుత్వం**

ప్రజాస్వామ్యం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలు తమ యొక్క అధికారాన్ని ఒక సంస్థ చేతికి అప్పగించుట ద్వారా హక్కులను అనుభవిస్తూ జీవిస్తాడు. ప్రజా ప్రతినిధులు విధానాలను రూపొందిస్తారు ప్రజలు ప్రభుత్వాల మధ్య సాన్నిహిత్యం ఉంటుంది.

**3.రాజకీయ పరిజ్ఞానం**

ప్రజాస్వామ్యం ఉత్తమ పౌరసత్వానికి శిక్షణాలయం గా పనిచేస్తుంది. ప్రజలను విజ్ఞానవంతులుగా చేస్తుంది పార్టీలు ప్రచారము, శాసనసభలు, చర్చలు మొదలైనవి ప్రజల రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తాయి కాబట్టి ప్రజాస్వామ్యం ప్రజలలో రాజకీయ పరిజ్ఞానం పెరుగుతుంది.

**4.ప్రభుత్వాన్ని మార్చడం సులభం**

ప్రజలకు వ్యతిరేకంగా పనిచేసే ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టి తొలగించవచ్చు. తద్వారా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సులభమవుతుంది. ఓటు ద్వారా ప్రభుత్వాన్ని మార్చుకోవచ్చు.

**5.ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత**

ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి అధిక ప్రాధాన్య ఇవ్వబడుతుంది. ఏ ప్రభుత్వమైతే ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నడుచుకుంటుకుందో ఆ ప్రభుత్వాన్ని ప్రజలు సహించరు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాలు చట్టాలు చేయవలసి ఉంటుంది ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకిస్తే ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోతాయి కాబట్టి ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ప్రజాస్వామ్యంలో పైన వివరించిన సుగుణాలు మాత్రమే కాకుండా లోపాలు కూడా ఉన్నాయి అవి

**1.అజ్ఞానుల పరిపాలన**

అరిస్టాటిల్ దృష్టిలోప్రజాస్వామ్యంలో అనగా మూక జన(Mobocracy) పరిపాలన ప్లేటో ప్రజాస్వామ్య అనగా అజ్ఞానులు పరిపాలన ప్రజాస్వామ్యంలో ఓట్లు లెక్కిస్తారు, కానీ వాటికి విలువ కట్టరు. మెజారిటీని బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ప్రజా ప్రతినిధులు అనుభవం లేని అసమర్థులు.

**2.ఖర్చు ఎక్కువ**

ప్రజాస్వామ్యంలో నిర్ణీత కాలానికి ఎన్నికలు జరుగుతాయి. కొన్నిసార్లు నిర్ణీత కాలానికి ముందే ఎన్నికలు జరుగుతాయి. వీటి వల్ల ఖర్చు ఎక్కువగా అయ్యే అవకాశముంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు డబ్బు ఎక్కువగా ఖర్చు చేస్తారు. అందువల్ల ప్రజాస్వామ్యం అధిక వ్యయంతో కూడుకున్నది.

**3.పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత**

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిలో ఏర్పడే అన్ని ప్రభుత్వాలు పార్టీ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత స్థాయి నైతిక విలువలకు ప్రాధాన్యత ఉండదు. ఎన్నికల్లో గెలవటమే పార్టీలు యొక్క ప్రధాన లక్ష్యం. కుల మత ప్రాంతీయ తత్వాలను రాజకీయ పార్టీలు రెచ్చగొడతాయి.

**4.ప్రభుత్వాలలో స్థిరత్వం ఉండదు**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు తరచుగా మారుతూ ఉంటాయి. ఎన్నికల ద్వారాను అవిశ్వాస తీర్మానాల ద్వారాను రాజకీయ అస్థిరత వలనను ప్రభుత్వాలు తరచూ మారుతూ ఉంటాయి. అందువలన అస్థిర ప్రభుత్వాలు ఏర్పడి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావు.

**5.మెజారిటీ ప్రభుత్వం కాదు**

కొన్ని సందర్భాల్లో అధికార పక్షం కంటే ప్రతిపక్షాలకే ఎక్కువ ఓట్లు వస్తాయి. కానీ ప్రతిపక్షాల మధ్య ఓట్లు చీలిపోవడం వల్ల అధికార పక్షం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. అందువల్ల ఇది మెజార్టీ ప్రభుత్వం కాదని విమర్శకుల అభిప్రాయం.

| సుగుణాలు | లోపాలు |
|---|---|
| వ్యక్తి యొక్క హక్కులకు భద్రత | అజ్ఞానుల పరిపాలన |
| ప్రజలు ప్రభుత్వం | ఖర్చు ఎక్కువ |
| రాజకీయ పరిజ్ఞానం | పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత |
| ప్రభుత్వాన్ని మార్చడం సులభం | ప్రభుత్వాలలో స్థిరత్వం ఉండదు |
| ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత | మెజారిటీ ప్రభుత్వం కాదు |

ప్రజాస్వామ్యంలో కొన్ని లోపాలున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ఇంచుమించుగా అన్ని దేశాలలోనూ అమలులో ఉంది **ఎడ్వర్డ్ కార్పెంటర్** అనే రచయిత ప్రజాస్వామ్యం గురించి ఈ విధంగా వ్యాఖ్యానించారు."O Disrespectable గౌరవమైన ప్రజాస్వామ్యం నేను నిన్ను ప్రేమిస్తున్నాను".

# UNIT IV – ప్రజాస్వామ్యం విజయవంతంగా పని చేయుటకు అవసరమైన అనుకూల పరిస్థితులు

## Introduction

ప్రాచీన కాలం నుండి ప్రజాస్వామ్యం ఆయా దేశాల్లో ఉన్నప్పటికీ నియంతృత్వం సైనిక ప్రభుత్వాల అది విజయవంతం కాలేకపోయింది.19 వ శతాబ్దంలో అభివృద్ధి చెందినట్లుగా చెబుతున్నప్పటికీ వాస్తవంగా అది రెండో ప్రపంచ యుద్ధ అనంతరం అభివృద్ధి చెందినదని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం అనే తెలుగు పదానికి సమానమైన ఆంగ్లపదం Democracy.ఈ Democracy అనే ఆంగ్ల పదం నుండి Demos Cratia అనే గ్రీకు పదాల నుండి పుట్టింది. Demos అనగా ప్రజలు Cratia అనగా అధికార అని అర్థం.ప్రజాస్వామ్యం అంటే ప్రజల యొక్క పరిపాలనను లేదా అధికారం అని అర్థం. ప్రపంచంలో ఇంచు మించు అన్ని దేశాలు ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్నాయి.

ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ఈ దిగువ తెలియజేసిన అనుకూలమైన పరిస్థితులు అవసరం అవి

| | |
|---|---|
| **సమానత్వం** | దేశంలో ఉన్న ప్రజలందరూ సమానమైన అవకాశాలు పొందినప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. రాజరికం సైనిక నియంతృత్వాలు సమానత్వ భావన ఉండదు. ప్రజాస్వామ్యంలో మాత్రమే సమానత్వానికి ప్రాధాన్య ఇవ్వబడుతుంది.సాంఘిక ఆర్థిక రాజకీయ పౌర సమానత్వాలు ఉన్నప్పుడే ప్రజలందరూ అభివృద్ధి చెందుతారు.తద్వారా ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది. |

| | |
|---|---|
| **హక్కులు** | హక్కులు వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయి. ప్రజాస్వామ్యంలో సమానత్వ ప్రాతిపదికపై వ్యక్తికి హక్కులు ఇవ్వబడ్డాయి.పౌరహక్కులు, రాజకీయ హక్కులు, ప్రాథమిక హక్కులు ప్రతివ్యక్తికి ఉపయోగడతాయి. హక్కులు అనుభవించుట ద్వారా ప్రజలు సమాజంలోఅభివృద్ధి చెందుతూ ఉంటారు.కావున పజాసా౯c విజయవంతం కావాలంటే హకు లు అవసరం. |
| **దూరదృష్టిగల నాయకత్వం** | మంచి నాయకత్వం దేశాన్ని అభివృద్ధి పదంలోనడిపిస్తుంది. నాయకత్వం సరిగ్గా లేనప్పుడు దేశంలో సమస్యలు పెరుగుతాయి. ఏదేశమైనా సమస్యలను ఎదుర్కొంటుంది. అంటే దానికి కారణం నాయకత్వలో సమస్యలను పరిష్కరించగలిగినవాడే నాయకుడు అవుతాడు. కాబట్టి మంచి నాయకత్వం పజాసా౯మ౯ం విజయవంతం కావాలంటే అవసరం. |
| **సైనికనియంతృత్వంఉండకూడదు** | ప్రజాస్వామ్యానికి బద్ధశత్రువు సైనిక నియంతృత్వం ప్రాచీన మధ్యయుగాలలో ప్రజాస్వామ్యానికి ఏమాత్రం అవకాశంలేదు.దానికి కారణం ఆకాలంలో సైనిక నియంతృత్వం ఉండటం.ఎక్కడైతే స్వేచ్ఛ ఉండదో అక్కడ ప్రజాస్వామ్యానికి అవకాశం ఉండదు.కాబట్టి ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సైనిక నియంత౹త౯ం ఉండకూడదు. |
| **క్రమముతప్పనిరీతి లోఎన్నికలు** | ఎన్నికలు ప్రజల యొక్క అభిప్రాయాన్ని తెలియజేస్తాయి. ఎన్నికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేసి ప్రభుత్వాలను మార్చుకుంటారు. సాధారణముగా చాలా దేశాల్లో ప్రభుత్వం యొక్క కాలపరిమితి 5 సంవత్సరాలు ఉంటుంది.ఈ ఎన్నికలు క్రమం తప్పకుండా 5 సంవత్సరాలకు ఒకసారి జరగాలి. అపు౹డే పజాసా౯మ౯ం విజయవంతం అవుతుంది. |

| | |
|---|---|
| **అవినీతి ఉండకూడదు** | అవినీతి ప్రజాస్వామ్యానికి చీడపురుగులాంటిది. రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, మీడియా అవినీతిలో నిండినప్పుడు ప్రజాస్వామ్యం వర్ధిల్లదు.వీరందరూ నీతి నిజాయితీలు కలిగి ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. తద్వారా ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది. |
| **స్థానికసంస్థలు** | అధికార వికేంద్రీకరణ కొరకు స్థానిక సంస్థల అవసరం స్థానిక సమస్యలను పరిష్కరించడానికి స్థానిక సంస్థలు ఎంతో అవసరం. వీటికి కూడా క్రమం తప్ప నిరీతిలో ఎన్నికలు నిర్వహించాలి. ఇది నాయకత్వ శిక్షణ సంస్థలుగా పనిచేస్తాయి. కాబట్టి స్థానిక సంస్థలు అవసరం. |
| **బలమైనప్రతిపక్షం** | బలమైన ప్రతిపక్షంలేనప్పుడు ప్రభుత్వం తనఇష్టానుసారంగా పనిచేస్తుంది .ప్రతిపక్షాల బలహీనత ప్రభుత్వాన్ని ఎంతగానో ఉపకరిస్తుంది. ఎందువల్లనంటే ప్రభుత్వం తన ష్టానుసారంగా పనిచేసుకోవడానికి ప్రతిపక్షాల బలహీనత ఉపయోగపడుతుంది.అలా కాకుండా బలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడు ప్రభుత్వం జాగ్రత్తగా పనిచేస్తుంది. |
| **బాధ్యతహితమైన పౌరులు** | దేశంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుంది. యువతమంచి అలవాట్లు నేర్చుకోవాలి. సోమరితనాన్ని, మత్తుపదార్థాల వాడకానికి దూరంగా ఉండాలి. అలా ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది |

పైన వివరించిన కారణాలు ప్రజాస్వామ్య విజయానికి చాలా అవసరం ఈనాడు ఇటువంటి పరిస్థితులు ఆయా దేశాల్లో లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

# UNIT IV – ప్రత్యక్ష ప్రజాస్వామ్యం పద్ధతులు

## Introduction

ప్రజాస్వామ్యం అనగా ప్రజల యొక్క పరిపాలన అని అర్థం ప్రజలందరూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటారు ప్రజాస్వామ్యాన్ని తెలుగు పదానికి సమానమైన ఆంగ్లపదం Democracy.Democracy అనే ఆంగ్ల పదం Demos Cratia అనే రెండు గ్రీకు పదం నుండి పుట్టింది. Demos అనగా ప్రజలు Cratia అనగా అధికారం లేదా పాలన అని అర్థం రెండు రకాలుగా ఉంటుంది.


1. **ప్రత్యక్ష ప్రజాస్వామ్యం**

అనగా ప్రజలందరూ ప్రత్యక్షంగా శాసన ప్రక్రియలో పాల్గొంటారు.

2. **పరోక్ష ప్రజాస్వామ్యం**

అనగా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ప్రజలు పరోక్షంగా శాసన ప్రక్రియలో పాల్గొనుట ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రాచీన గ్రీకు రాజ్యాలైన Sparta, Athens లో అమలులో ఉండేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అమలులో ఉంది.

### ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులు




ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అమలులో ఉన్న స్విట్జర్లాండ్ ఈ దిగువ తెలియజేసిన పద్ధతులు అమల్లో ఉన్నాయి.

1. **ప్రజాభిప్రాయ సేకరణ**

దీనిని ప్రజా నిర్ణయ సేకరణ అని అంటారు. శాసనసభ రూపొందించిన బిల్లుల పై ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి అనుసరించే ఎన్నిక విధానాన్ని ప్రజా నిర్ణయ సేకరణఅని అంటారు.

ఇవి రెండు రకాలు

**A. నిర్బంధ ప్రజా నిర్ణయ సేకరణ**

రాజ్యాంగ సవరణ చట్టాలన్నింటినీ తప్పనిసరిగా ప్రజా నిర్ణయ సేకరణకు పంపే పద్ధతిని నిర్బంధ ప్రజా నిర్ణయ సేకరణ అంటారు.

**B. ఐచ్చిక ప్రజా నిర్ణయ సేకరణ**

దీని ప్రకారం అన్ని శాసనాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి గాని నిర్బంధం లేదు. స్విట్జర్లాండ్ లో 50 వేల మంది ఓటర్లు ఒక అభ్యంతరం ద్వారా ఏ శాసనాన్ని ప్రజా నిర్ణయ సేకరణకు పంపాలి అని కోరితే అటువంటి బిల్లులు ప్రజాభిప్రాయ సేకరణకు పంపవచ్చు. దీనిని ఐచ్చిక ప్రజా నిర్ణయ సేకరణ అని అంటారు.

**2. చొరవ లేదా ప్రజాభిప్రాయ నివేదన**

ప్రజలు తమకు అవసరమైన చట్టాలను కోరుకోవడం లేదా అమలులో ఉన్న చట్టాలను సవరించమని కోరడం జరిగితే దానిని చొరవ లేదా ప్రజాభిప్రాయ నివేదన అంటారు.

ఇవి రెండు రకాలు అవి

**A. బిల్లు రూపంలో ఉన్న అభిప్రాయ నివేదన**

దీని ప్రకారం ప్రజలు తమంతట తామే బిల్లును రూపొందించుకుని శాసనసభకు సమర్పించుట.

**B. బిల్లు రూపంలోనే అభిప్రాయ నివేదన**

దీని ప్రకారం కొంతమంది పౌరులు తమ అభిప్రాయాన్ని బిల్లు రూపంలో కాకుండా స్పష్టంగా ప్రభుత్వానికి సమర్పించుట.

**3. పునరాయణం**

అనగా వెనుకకు పిలిచుట (Re Call) అని అంటారు.ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అభిప్రాయానికి వ్యతిరేకంగా నడుచుకున్నప్పుడే ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసినప్పుడు ఆ ప్రజా ప్రతినిధులను వెనుకకు పిలుచుకు పునరాయణం అంటారు.

**4. ప్రజా నిర్ణయ సేకరణ**

ఒక చట్టాన్ని అమలు పరిచి విషయంలోనూ జాతీయ అంతర్జాతీయ పరిష్కార విషయంలోనూ ప్రభుత్వం ప్రజా నిర్ణయాన్ని కోరుతుంది. అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని ప్రభుత్వం గౌరవిస్తుంది.

# UNIT IV – ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రయోజనాలు లోపాలు

## Introduction

ప్రజలందరూ ప్రత్యక్షంగా పరిపాలన లో పాల్గొనే విధానాన్ని ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అని అంటారు. ఈ విధానంలో ప్రజలు బడ్జెట్ ను ఆమోదించడం ప్రభుత్వ విధానాలను రూపొందించడం రాజ్యాంగాన్ని సవరించడం వంటి కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటారు. ప్రాచీన గ్రీకు నగర రాజ్యలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అమలులో ఉండేది. ఈనాడు ప్రత్యక్ష ప్రజాస్వామ్యం స్విట్జర్లాండ్ లో ఉన్నది. ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ప్రయోజనాలు లోపాలు కలవు.

**ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రయోజనాలు**

ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ఈ దిగువ ఉదహరించబడిన ప్రయోజనాలు కలవు.

1. ఈ విధానంలో ప్రజలు ప్రజా నిర్ణయం సేకరణ, చొరవ మొదలగు పద్ధతుల ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో పాల్గొంటూ రాజ్య సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తుంటారు. ప్రజలలో అధికారాన్ని కలిగి ఉన్నారన్న సూత్రం నిరూపించబడుతుంది.

2. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం రాజ్యాలలో ప్రజలు పార్టీ ప్రయోజనాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారు. సభ్యులను ఎన్నుకోవడంలో పార్టీ ప్రాతిపదిక ఉండదు. సభ్యులను ఎన్నుకొనుటలో శక్తి సామర్థ్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

3. శాసనం నిర్మాణంలోనూ సమస్యల పరిష్కారంలోనూ ప్రజలే ప్రముఖపాత్ర నిర్వహిస్తారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ప్రభుత్వ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుని చురుకుగా పనిచేస్తుంది.

4. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం దేశములలో ప్రజలు తమకు ఇష్టం లేని శాసనాలను తిరస్కరించడానికి అవకాశం ఉంటుంది. ప్రజలు తమకు కావలసిన శాసనములను రూపొందించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరే అవకాశం ఉంటుంది.

5. ప్రత్యక్ష ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు రాజకీయ పరిజ్ఞానం పెంపొందుతుంది. ప్రజలు రాజకీయ పార్టీల లక్ష్యాలను ప్రణాళికలను తెలుసుకుంటారు. ప్రజలలో శాసనం పట్ల గౌరవం పెరుగుతుంది.

6. ప్రత్యక్ష ప్రజాస్వామ్య రాజ్యాలలో శాసనాలను వీటో చేసే అధికారం ప్రజలకే ఉంటుంది. ప్రజలు పార్లమెంట్ లో మూడవ సభగా వ్యవహరిస్తారు. ఇలాంటి ప్రజా అధికారం పరోక్ష ప్రజాస్వామ్యం ఉండదు.

7. ప్రత్యక్ష ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రభుత్వం, పాలనలో ఉన్నా లేకపోయినా, ప్రజలు నియంత్రణ అధికారాన్ని వినియోగిస్తారు, తరచుగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. అప్పీలు లేకుండా అంతిమ మాటగా చెప్పగల అధికారం ప్రజలకు ఉంటుంది.

8. ప్రత్యక్ష ప్రజాస్వామ్య రాజ్యాలలో పునరాయనము అను పద్ధతి ద్వారా అవినీతిపరులు, అసమర్ధులు అయినా ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను తొలగించడానికి అవకాశం ఉంటుంది.

**ప్రత్యక్ష ప్రజాస్వామ్య లోపములు :–**ప్రత్యక్ష ప్రజాస్వామ్యం లో ఈ దిగువ ఉదహరించబడిన లోపములు కలవు.

1. ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులైన ప్రజా నిర్ణయం సేకరణ, చొరవ, పునరాయనము మొదలగు పద్ధతులు నిర్వహణకు విపరీతమైన ఖర్చు అవుతుంది.

2. చట్టం నిర్మాణంలో కాలయాపన జరుగుతుంది. సత్వర నిర్ణయాలను ప్రభుత్వం తీసుకొని లేకపోతుంది.

3. శాసనాలను అర్థం చేసుకోవడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానము సాధారణ ప్రజలలో బహు తక్కువగా ఉంటుంది. ప్రజల ప్రతిపాదనలు లోపభూయిష్టమైనవిగా ఉండవచ్చు.

4. ప్రజా ప్రతినిధులను వెనుకకు రమ్మనమనే పిలుపు దుష్ప్రభావం, వారిని అపఖ్యాతి పాలు చేయడంలో అవుతుంది. అందువలన మేధావులు ఆత్మాభిమానం కలిగిన వ్యక్తులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికలలో పోటీ చేయరు.

5. ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులు శాసనసభను దుర్భరం చేస్తున్నాయి. శాసనసభ సంప్రదింపులు సంఘం గా మారింది. శాసన నిర్మాణంలో శాసనసభ్యులు విలువ పోతుంది. శాసనసభ్యులు గౌరవ దెబ్బతింటాయి. శాసనసభ్యులలో అయిష్టత, అజాగ్రత్త పెరుగుతుంది.

6. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం వెనుకబడిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపయోగకరమైనది కాదు.

7. శాసనములను రూపొందించుట లో శాసనసభ్యులకు స్వేచ్ఛ ఉండదు. తత్ఫలితంగా శాసనసభ్యులు స్థితి దిగజారిపోతుంది.

**ముగింపు**

ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అనగా ఒక దేశంలో ప్రజలు ముఖ్యంగా వయోజనులు అందరూ ఒకచోట సమావేశమై తమ సమస్యలను వ్యక్తం చేసుకొని, వాటిని గురించి క్షుణ్ణంగా చర్చించి, సమస్య పరిష్కారానికి నిర్ణయాలు తీసుకొని, ఆ నిర్ణయాలు వారే అమలు పరచుకునే విధానం. అంటే ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో సమస్యలు వ్యక్తం చేసేవారు, చర్చించేవారు, నిర్ణయాలు చేసే వారు, ఆ నిర్ణయాలను అమలుపరిచే వారు అంతా ప్రజలే. ప్రత్యక్ష ప్రజా విధానం క్రీస్తు పూర్వం గ్రీకు నగరాలలో అమలులో ఉండేది.కానీ ఆధునిక రాజ్యాలు విశాల భూభాగంతో, లక్షల కోట్ల సంఖ్యలో జనాభా కలిగియున్నవి. కనుక ప్రత్యక్ష ప్రజాస్వామ్యం విధానము ఆధునిక రాజ్యాలలో ఆచరణ సాధ్యం కాదు. కానీ కొన్ని దేశాలలో కొన్ని ప్రత్యక్ష ప్రజాస్వామ్యం పద్ధతులు పాటించడం జరుగుచున్నవి.

# UNIT IV – పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం లక్షణాలు

## Introduction

మెజారిటీ ఓటర్ల ద్వారా పరిపాలించే వాడే విధానాన్ని పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అని చెప్పవచ్చు.ఈ విధానంలో ఓటర్లచే ఎన్నుకోబడిన కొద్ది మంది ప్రతినిధులు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటారు. మెజారిటీ అభిప్రాయం మేరకు ప్రజా ప్రతినిధులు ప్రజల తరఫున పరిపాలిస్తారు.

**ముఖ్యాంశాలు:**

పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గల ముఖ్య అంశాలను ఈ క్రింది విధంగా వివరించడం జరిగింది.

### 1. నియోజకవర్గం

నియోజకవర్గం అనగా ప్రజాప్రతినిధులు ఎన్నుకోవడానికి అర్హులైన ఓటర్లు అని అర్థం. ఓట్ల సంఖ్య చట్టం ద్వారా నిర్వహించబడును.

### 2. శాసన సభలు

ప్రజా ప్రతినిధులతో శాసనసభ్యులు ఏర్పడతాయి. శాసనసభ్యులు రాజకీయ నిర్ణయాలు తీసుకుని శాసనాలను రూపొందిస్తాయి. ప్రభుత్వ పాలనా వ్యవహారాలలో వాటిదే అత్యున్నత అధికారం.

### 3. కార్యనిర్వాహకవర్గం

ఇది ప్రత్యేక వ్యక్తులతో కూడిన చిన్న వర్గం. ఇది ప్రజా నిర్ణయాలను అమలు చేస్తుంది.

## పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్షణములు

### 1. నిర్ణీత కాలానికి ఎన్నికలు

పరోక్ష ప్రజాస్వామ్యంలో ప్రతి నాలుగు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించబడతాయి. ఈ ఎన్నికలలో అర్హులైన ఓటర్లు ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. అసమర్థంగా పనిచేసే అధికార పార్టీని పదవి నుండి తొలగించడానికి ఎన్నికలు ప్రజలకు బాగా ఉపయోగపడతాయి. శాసనసభలో ప్రజలకు బాధ్యత వహించి ఉండటానికి ఈ నిర్ణీత కాల ఎన్నికల అవసరం. ప్రజాస్వామ్యంలో అధికారానికి మూలాధారం ప్రజలే.

**పరోక్ష లేదా ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్షణములు**

- నిర్ణీత కాలానికి ఎన్నికలు
- మెజారిటీ పాలన
- ప్రజా మద్దతు
- రాజకీయ సమానత్వం
- రాజ్యాంగ ఆధిక్యత
- పౌర హక్కులు
- భిన్నాభిప్రాయాలు ప్రకటన హక్కు
- ప్రజా సంప్రదింపులు

### 2. మెజారిటీ పాలన

ఎన్నికల అనంతరం పార్లమెంటులో మెజారిటీ స్థానాలను పొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అల్పసంఖ్యాకులకు రక్షణ ఉంటుంది. అల్పసంఖ్యాకుల హక్కులు సాధారణంగా రాజ్యాంగంలో పొందుపరిచి ఉంటాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన అల్పసంఖ్యాకుల హక్కులు పరిరక్షణ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం యొక్క ముఖ్య లక్షణంగా కొంతమంది పేర్కొన్నారు.

### 3. ప్రజా మద్దతు

ప్రభుత్వ విధానాలకు కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చే మద్దతు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యనికి ఒక ముఖ్య లక్షణం. ప్రజాస్వామ్యంలో విధాన నిర్ణయ కర్తల యొక్క న్యాయ బద్ధత ఓటర్ల మద్దతు పై ఆధారపడి ఉంటుంది. అటువంటి మద్దతు పొందడానికి ప్రజలకు విస్తృతమైన ప్రాతినిధ్యం కల్పించాలి. ఈ విధంగా ప్రజా ప్రభుత్వం, ప్రజా మద్దతు పై ఆధారపడి ఉంటుంది.

### 4. రాజకీయ సమానత్వం

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత ఎన్నికలలో వయోజన పౌరులందరూ ఓటు హక్కు ఉంటుంది. ప్రతి ఒక్కరి ఓటుకు సమాన విలువ ఉంటుంది. కుల, మత, లింగ, భాష, ప్రాంతీయ కారణాలపై ఏ పౌరుడికి ప్రభుత్వ పదవులకు అనర్హులుగా ప్రకటించడాన్ని వీలు లేదు.

### 5. రాజ్యాంగ ఆధిక్యత

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ బద్ధమైన, శాసన బద్ధమైన పరిపాలన ఉండాలి. ప్రజాస్వామ్య రాజ్యానికి ఒక లిఖిత రాజ్యాంగం ఉండాలి. రాజ్యాంగం నిర్ణయించిన హద్దులలో మాత్రమే ప్రభుత్వం తన అధికారాన్ని చెల్లించాలి. అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగాన్ని రాజ్యాంగ సాంప్రదాయాలని గౌరవించాలి.

### 6. పౌర హక్కులు

ఎన్నికలు, ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలంటే ప్రభుత్వం పౌరులకు కొన్ని పౌర హక్కులను తప్పనిసరిగా కల్పించాలి పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ, మొదలైనవి పౌర స్వేచ్ఛ ఉదాహరణలు. వీటిని న్యాయ వ్యవస్థ ద్వారా రక్షించుకునే హక్కులను పౌరుడికి ప్రభుత్వం కల్పించాలి.

### 7. భిన్నాభిప్రాయాలు ప్రకటన హక్కు

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిఘటించి హక్కు ప్రజలకు ఉంటుంది. మహాత్మాగాంధీ గారు సమర్పించారు.

### 8. ప్రజా సంప్రదింపులు

ప్రజా అవసరాల మేరకు ప్రభుత్వ పాలనను నిర్వహించడమే సమర్థవంతమైన పాలన అని పాలకులు గుర్తించాలి. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ప్రజల అవసరాలను కోరికలను తెలుసుకోవచ్చు. సమాచార సాధనాల ద్వారా కూడా ప్రజల అవసరాలను ప్రభుత్వం తెలుసుకోవచ్చు.

### ముగింపు

పరోక్ష ప్రజాస్వామ్య రాజ్యంలో సార్వభౌమాధికారం పౌర సమాజంలో నిక్షిప్తం అయి ఉంటుందని రాజకీయ వ్యవహారాలను ప్రజలు నియంత్రిస్తుందని పౌర సమాజానికి ఇష్టమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకునే అధికారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య రాజ్యాంగం నివసించే ప్రజలు ప్రజాస్వామ్యానికి అనుగుణమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ప్రభుత్వ యంత్రాంగం పని చేసినపుడు దానిని తొలగించే అధికారం వారికి ఉంటుంది.

# UNIT IV – అభిప్రాయ నివేదన (INFORMULATED INITIATIVE)

## Introduction

దీనిని చొరవ అని కూడా అంటారు. ఇది ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతిలో ఒకటి ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ప్రాచీన గ్రీక్ నగర రాజ్యాలైన Sparta,Athens ఏజెన్సీలో అమలులో ఉండేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్లో అమలులో ఉన్నది. ఈ ప్రత్యక్ష ప్రజాస్వామ్యం కొన్ని పద్ధతుల ద్వారా పని చేస్తుంది వీటిలో అభిప్రాయ నివేదన లేదా చొరవ కూడా ఒకటి.

### అభిప్రాయ నివేదన చొరవ

ఒక నిర్ణీత సంఖ్యలో ప్రజలు తమ అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చే అవకాశం కల్పించే పద్ధతిని చొరవ అని అంటారు. దీనిలో ప్రజలే బిల్లులను ప్రవేశపెట్టవచ్చు ప్రజలే చొరవ తీసుకుని తమ అభిప్రాయాలను ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చు. ప్రభుత్వ శాసనాలను ప్రజల యొక్క నివేదనానికి నివేదించాల్సిందిగా ప్రజలు కోరవచ్చు.

ప్రజాభిప్రాయ(అభిప్రాయ) నివేదన రెండు రకాలుగా ఉంటుంది. అవి

1. బిల్లు రూపంలో ఉన్న అభిప్రాయ నివేదన
2. బిల్లు రూపంలో లేని అభిప్రాయ నివేదన

### 1. బిల్లు రూపంలో ఉన్న అభిప్రాయ నివేదన

దీని ప్రకారం ప్రజలు తమంతట తామే బిల్లులను రూపొందించి శాసనసభలకు సమర్పిస్తారు శాసనసభఆ బిల్లులను ఆమోదించాలి లేదా ప్రజాభిప్రాయ సేకరణకు సమర్పించాలి అదే విధంగా జరుగుతుంది.

**A** 50 వేల మంది ప్రజలు తమ అభిప్రాయాలను నిర్దిష్టంగా ఒక బిల్లు రూపంలో ఉంచాలి దానిని ప్రభుత్వానికి సమర్పించాలి.

**B** ఫెడరల్ అసెంబ్లీ అంటే స్విట్జర్లాండ్ లో పార్లమెంట్ పేరు ఫెడరల్ అసెంబ్లీ అభిప్రాయ నివేదనను ఆమోదించాలి.

**C** మరలా ఆ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి.

**D** మెజారిటీ ప్రజలు ఆ బిల్లును అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు అది శాసనం అవుతుంది.

**E** ఒకవేళ ఫెడరల్ అసెంబ్లీ ఆ బిల్లును తిరస్కరించినప్పుడు ఆ శాసనాలు రద్దవుతాయి.

**F** కొత్తగా ఎన్నికలు జరిగిన తరువాత ఏర్పడిన ఫెడరల్ అసెంబ్లీ ఆ బిల్లును ఆమోదించి దానిపై అభిప్రాయాన్ని సేకరణను చేస్తుంది.

### 2. బిల్లు రూపంలో లేని అభిప్రాయ నివేదన

**A** 50 వేల మంది ప్రజలు తన అభిప్రాయాన్ని బిల్లురూపంలో కాకుండా అస్పష్టంగా ప్రభుత్వానికి నివేదిస్తారు.

**B** అస్పష్టంగా ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఫెడరల్ అసెంబ్లీ ఆమోదించి దానిని ఒక బిల్లు రూపాన్ని కల్పించి ఆ తర్వాత ప్రజామోదానికి నివేదిస్తారు.

**C** అత్యధిక సంఖ్యాక ప్రజలు దానిని ఆమోదించిన యెడల  అది శాసనం అవుతుంది.

**D** ఒకవేళ ఫెడరల్ అసెంబ్లీ దానిని ఆమోదించకపోతే ఆ తరువాత ఏర్పడిన ఫెడరల్ అసెంబ్లీ దానిని ఆమోదించాలి. మరలా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి. మెజార్టీ ప్రజలు దానిని ఆమోదిస్తే అది చట్ట అవుతుంది.

# UNIT V – POLITICAL PARTIES PRESSURE GROUPS AND PUBLIC OPINION (రాజకీయ పార్టీలు ఒత్తిడి వర్గాలు మరియు ప్రజాభిప్రాయం):

## రాజకీయ పార్టీలు అర్థము, నిర్వచనము, విధులు

### Introduction

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పక్షాలు ఏర్పాటు అవసరం. ప్రజాస్వామ్యం ప్రభుత్వం అంటే వాస్తవానికి పార్టీ ప్రభుత్వమే. అది విజయవంతం కావాలంటే సుస్థిరమైన పార్టీ వ్యవస్థ ఉండి తీరాలి. ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం నిర్ణీత కాలానికి ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల ద్వారా వెల్లడి చేయడం జరుగుతుంది. అందుకు ఎన్నికల అవసరం. ఎన్నికలలో నిలబడే అభ్యర్థులు ప్రజాస్వామ్య విజయానికి తాము చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజాహిత విధానాలను ప్రజలకు తెలపవలసి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని చాలా పెద్ద ఎత్తున నిర్వహించవలసి ఉంటుంది. అది ఒక వ్యక్తి తో జరిగే పని కాదు. అందుకోసం ప్రజా సమస్యలపై ఒకే విధమైన అభిప్రాయాన్ని అవగాహనను కలిగి ఉన్న వ్యక్తులు అందరూ ఒక రాజకీయ సంఘంగా సంఘటితమై ఎన్నికలలో గెలుపు పొందవలసి ఉంటుంది. అట్లా సంఘటితమైన పౌరుల సముదాయాలు లేదా రాజకీయ పార్టీలు అని అనవచ్చు.

### రాజకీయ పార్టీలు నిర్వచనాలు

| ఎడ్మండ్ బర్క్ | మైకైవర్ |
| --- | --- |
| • "తామందరూ అంగీకరించిన ఒకానొక ప్రత్యేక నియమాన్ని అనుసరించి జాతీయ ప్రయోజనం కోసం సమిష్టిగా కృషి చేయటానికి ఏకమైన వ్యక్తుల సముదాయమే రాజకీయ పక్షం" | • "ఏవో కొన్ని సూత్రాలను లేదా విధానాలను సమర్థిస్తూ రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారా ప్రభుత్వాన్ని చేపట్టడానికి కృషి చేసే సంఘటిత సంస్థ" అన్నాడు. |

### రాజకీయ పార్టీలు విధులు

రాజకీయ పార్టీలకు ఈ క్రింది విధంగా తెలియజేయబడిన విధులను ఉన్నాయి. అవి

- ప్రాతినిధ్యం
- సమీకృతం
- విధానాల రూపకల్పన
- రాజకీయ ఎంపిక
- ప్రభుత్వాన్ని నియంత్రించడం
- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధాన కర్త
- రాజకీయ నాయకత్వాన్ని రూపొందించడం
- జాతీయ ఆదర్శాలు - ఉత్తమ రాజకీయ విలువలు
- భావ ప్రకటనలో దోహదకారి
- ఇతర విధులు

**రాజకీయ పార్టీలు విధులు**




### 1ప్రాతినిధ్యం

రాజకీయ పార్టీ యొక్క మొదటి విధి ప్రజల యొక్క అవసరాలను, ఆకాంక్షలను నివేదించడం తద్వారా ప్రభుత్వాల చేత ఆ అవసరాలను తీర్చే నిర్ణయాలు తీసుకునేట్లు చేయడం.

### 2. సమీకృతం

వ్యక్తులను రాజకీయ పార్టీలు రాజకీయ భాగస్వామ్య విధానంలోనికి తీసుకుని వస్తాయి. రాజకీయ వ్యవస్థలో రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సాంఘికీకరణ మరియు సమీకరణ అనే వాటిని రాజకీయ పార్టీలు తీసుకుని వస్తాయి. వివిధ వర్గాల, వివిధ ప్రాంతాల, వివిధ భాషా సంస్కృతుల మధ్య ఒక ముడి వేసి, వారందరినీ ఒక రాజకీయ చట్రంలో ని తీసుకుని వస్తారు.

**3. విధానాల రూపకల్పన**

రాజకీయ పార్టీలు దేశ విశాల ప్రజాహితం కోసం జాతీయ విధానాలను రూపొందించడంలోను, ప్రభుత్వాలు ఏర్పరిచే వాటిని అమలు చేయడం వంటి కార్యాలను చేయడం.

**4. రాజకీయ ఎంపిక**రాజకీయ పార్టీలు భవిష్యత్ జాతీయ రాజకీయ నేతలను వెదుకుటకు ఒక వేదికగా వుంటాయి

**5. ప్రభుత్వాన్ని నియంత్రించడం**

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని నియంత్రించగలదు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వం యొక్క చర్యలను గమనిస్తూ ఉంటుంది.

**6. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధాన కర్త**

రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంబంధాన్ని నెలకొల్పే వ్యవస్థగా వ్యవహరిస్తాయి. ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత విధానాలకు ఘనంగా తోడ్పడి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తగా పనిచేస్తాయి.

**7. రాజకీయ నాయకత్వాన్ని రూపొందించడం**

రాజకీయ పార్టీలు సాధారణ కార్యకర్తగా చేరిన ఒక సామాన్య వ్యక్తి పార్టీ మద్దతుతో అత్యున్నత పదవులను పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. తమ పార్టీ కార్యకర్తలు విధి నిర్వహణలో ప్రదర్శించే దక్షత, నైపుణ్యం, శక్తి సామర్థ్యాలను అంచనా వేసి వారికి బాధ్యతాయుతమైన ఉన్నత పదవులను రాజకీయ పార్టీలు కట్టబెడతాయి. సమర్థులైన కార్యకర్తలు జాతి నిర్మాతలు గా తయారవుతారు.

**8. జాతీయ ఆదర్శాలు – ఉత్తమ రాజకీయ విలువలు**

ప్రతి రాజకీయ పార్టీ ఒక తాత్విక సిద్ధాంతం ఆధారంగా ఉంటుంది. వాస్తవ వ్యవహారంలో అవి ప్రకటిస్తూ ఉంటే ఆదర్శాలకు, విలువలకు ఎంత భిన్నంగా ప్రవర్తించినా జాతి ఆదర్శాలు ఉత్తమ రాజకీయ విలువల పట్ల రాజకీయ పార్టీలు భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుంది.

**9. భావ ప్రకటనలో దోహదకారి**

రాజకీయ పార్టీలు రాజ్యాంగ ఎదుర్కొంటూ ఉండే వివిధ సమస్యలపై పలు రకాల భావాలను ప్రకటిస్తూ దళారీల వ్యవహరిస్తూ ఉంటాయని లోయల్ అభిప్రాయపడ్డాడు.

**10. ఇతర విధులు**

ఎన్నికలను గూర్చి ప్రభుత్వ విధానాలను గురించి ప్రజలలో ఆసక్తిని రాజకీయ పార్టీలు ప్రేరేపిస్తాయి. రాజకీయ సమస్యలను విశ్లేషించి వాటి పరిష్కారానికి కృషి చేస్తాయి. ప్రభుత్వ అధికారం పొందని ఇతర పార్టీలు ప్రతిపక్ష స్థానాన్ని పొంది ప్రభుత్వం పని చేస్తుండే తీరుతెన్నులను బాధ్యతాయుతంగా నిర్మాణాత్మకంగా విమర్శిస్తూ ఉంటాయి. సుదూర ప్రాంతాల ప్రజలను రాజకీయ

పార్టీలు చాలా సన్నిహితం చేస్తాయి. సాంఘిక ఆర్థిక అడ్డంకులను తొలగించడం రాజకీయ పార్టీలు ప్రజలకు అండగా నిలుస్తాయి. మారిన్ డూవెర్గర్ అభిప్రాయంలో రాజకీయ పార్టీలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే సాధనాలు. ఒక్క బొట్టు రక్తం చిందించిన అవసరం లేకుండా మిక్కిలి శాంతియుతంగా రాజ్యంలో రాజ్యంగా చట్టబద్ధంగా రాజకీయ పరివర్తనను సాధిస్తాయి.

# UNIT V – రాజకీయ పార్టీల వర్గీకరణ

## Introduction

భారతదేశంలో రాజకీయ పార్టీలు జాతీయోద్యమ కాలంలోని అవతరించాయి.1885 లో భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశంలో మొట్టమొదటి పార్టీ ఆ తర్వాత అనేక జాతీయ ప్రాంతీయ పార్టీల ఆవిర్భవించాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా నేడు జాతీయ పార్టీలు 51 ప్రాంతీయ రాష్ట్ర పార్టీలు రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీలు ఉన్నాయి.

### రాజకీయ పార్టీల గుర్తింపు

ప్రజాప్రాతినిధ్య చట్టం 1956 ప్రకారం రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకోవాలి. ఆ పార్టీ సిద్ధాంతాలు నిర్మాణం విధి విధానాలు పేర్కొంటూ రాజ్యాంగం పట్ల రాజ్యాంగ లక్ష్యాలైన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర, సమగ్రతను కాపాడతానని ప్రమాణం చేస్తూ అఫిడవిట్ లో పేర్కొనవలసి ఉంటుంది.

### భారత రాజకీయ పార్టీల లక్షణాలు

1. భారతదేశంలో బహుళ రాజకీయ పార్టీ వ్యవస్థ అమలులో ఉంది.

2.దేశంలోని కొన్ని పార్టీలకు నిర్దిష్టమైన రాజకీయ ఆదర్శం కానీ సామాజిక ఆర్థిక లక్ష్యాలు గాని లేవు. చాలా రాజకీయ పార్టీలు సమ్మోహన నాయకత్వం లేదా వ్యక్తి ఆశ్రయిత ప్రాతిపదికన ఏర్పడ్డాయి. రాజకీయ పార్టీలలో అనేకం ప్రాంతీయ స్వభావాన్ని కలిగి ఉన్నాయి.

3. భారతదేశంలో చాలా సందర్భాల్లో కాంగ్రెస్ ఏక పార్టీ ప్రాధాన్యత కొనసాగించింది.

4. అభ్యుదయ కమ్యూనిస్ట్ భావాలతో, విప్లవ పంథాలతో కొన్ని రాజకీయ పార్టీలు ఏర్పడ్డాయి.

5. రాజకీయ పార్టీలలో పార్టీ ఫిరాయింపులు చీలకలు, కలయికలు సాధారణ అంశాలుగా గోచరిస్తాయి.

### రాజకీయ పార్టీలు వర్గీకరణ

ఎన్నికల సంఘం కొన్ని ప్రాతిపదిక పైన రాజకీయ పార్టీలను ఈ క్రింది విధంగా వర్గీకరించింది. 1968 ఎన్నికల చట్టాల ఆదేశం మేరకు రాజకీయ పార్టీలను రెండు రకాలుగా వర్గీకరించారు. అయితే ఈ వర్గీకరణకు చట్టబద్ధత లేదు.

1. జాతీయ పార్టీలు 2.ప్రాంతీయ పార్టీలు 3. నమోదిత మరియు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు

## 1. జాతీయ పార్టీలు

కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల గుర్తులు వాటి నమోదుకు సంబంధించి 1968లో ఒక ఆదేశాన్ని జారీ చేసింది. దీనిలోని అంశాలను కాలాను గుణంగా సవరణ చేస్తారు. 2010 లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జాతీయ పార్టీగా గుర్తింపు పొందడానికి ఈ క్రింది షరతులను కలిగి ఉండాలి.

లోక్ సభ లేదా రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక రాజకీయ పార్టీకి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో పోలైన ఓట్లలో ఈ 6 శాతం ఓట్లు సాధించాలి. మరియు దీనితోపాటు ఏదైనా రాష్ట్రాలలో నాలుగు లోక్ సభ స్థానాలను గెలవాలి. లేదా లోక్ సభ అ సార్వత్రిక ఎన్నికలలో మూడు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో మొత్తం లోక్ సభ స్థానాలలో రెండు శాతం సీట్లను సాధించాలి. లేదా నాలుగు రాష్ట్రాలలో గుర్తింపు పొందిన పార్టీగా ఉండాలి.

ప్రస్తుతం దేశంలో ఈ క్రింది పార్టీలకు **జాతీయ పార్టీల హోదా** ఉంటుంది.

1. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (I.N.C)

2. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (C.P.I)

3. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (C.P.I. (M)

4. భారతీయ జనతా పార్టీ (B.J.P)

5. బహుజన సమాజ్ పార్టీ(B.S.P)

6.నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (N.C.P)

7. ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ (A.I.T.C)

## 2. ప్రాంతీయ లేదా రాష్ట్ర పార్టీ అర్హతలు

2016 లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం రాష్ట్ర పార్టీగా గుర్తింపబడాలంటే షరతులు వర్తిస్తాయి.

1. ఆ రాష్ట్ర శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలై చెల్లిన వాళ్లలో ఆరు శాతం ఓట్లు సాధించడంతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలను కూడా గెలవాల్సి ఉంటుంది.

2. ఆ రాష్ట్రంలో లోక్ సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోలై చెల్లిన ఓట్లలో ఆరు శాతం ఓట్లు తో పాటు ఒక లోక్ సభ స్థానానికి కూడా గెలవాల్సి ఉంటుంది.

3. ఆ రాష్ట్ర శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడు శాతం ఓట్లు గాని లేదా మూడు సీట్లు గాని సాధించాలి. లేదా ఆ రాష్ట్రంలోని ప్రతి 25 లోక్ సభ స్థానాలకు గాను ఒక స్థానాన్ని రాజకీయ పార్టీ సాధించాలి. లేదా లోక్ సభలో కానీ రాష్ట్ర శాసనసభలో కానీ గత ఎన్నికల్లో ఆ పార్టీకి రాష్ట్రంలో పోలైన 8% ఓట్లు వచ్చి ఉండాలి.

### 3. రిజిస్టర్డ్ పార్టీలు

జాతీయ పార్టీ హోదా ప్రాంతీయ పార్టీ హోదా లేని పార్టీలను రిజిస్టర్ పార్టీ అంటారు.

### ముగింపు

లోక్ సభ మరియు రాష్ట్ర శాసనసభలకు సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత పార్టీలు తమ పూర్వ హోదాను కలిగి ఉండటం లేదా కోల్పోవడం జరుగుతుంది. పై షరతులను ఒక పర్యాయము సంపూర్ణం చేసినంత మాత్రాన ఆ పార్టీలకు ఉన్న హోదా శాశ్వతంగా కొనసాగదు. అందుకే జాతీయ పార్టీల సంఖ్య ప్రాంతీయ పార్టీల సంఖ్య మారుతూ ఉంటుంది.

# UNIT V – భారతదేశంలో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భావానికి గల కారణాలు

## Introduction

ఒక ప్రత్యేక ప్రాంతానికి పరిమితమై పనిచేసే లేదా ఒక ప్రాంతంలోని లేదా వర్గ ప్రయోజనాల కొరకు పని చేస్తున్న పార్టీలను ప్రాంతీయ పార్టీలు అంటారు. సాధారణముగా ఈ పార్టీలు రాష్ట్రానికి పరిమితమై ఆ రాష్ట్ర అధికారాన్ని సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తాయి. కనుక కేవలం ఆ రాష్ట్ర ప్రజల నుండి ఈ పార్టీలు మద్దతు పొందుతాయి. ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని ఏర్పరచడమే కాకుండా భారత రాజకీయాల్లో ఈ పార్టీలు ఒక భాగంగా మారాయి. మరియు జాతీయ, ప్రాంతీయ, స్థానిక రాజకీయాలలో వీటి ప్రధాన పాత్ర ఉన్నది. తమిళనాడులో డీఎంకే మరియు ఏ ఐ డి ఎం కే, పంజాబ్ లో అకాలీదళ్, కాశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి, అస్సాంలో అస్సాం గణపరిషత్, ఒరిస్సాలో బిజూ జనతా దళ్, పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్, మహారాష్ట్ర ఎన్సీపీ, శివసేన, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మొదలైనవి మన దేశంలోని ముఖ్య ప్రాంతీయ పార్టీలు.

### ప్రాంతీయ పార్టీలు ఆవిర్భావానికి కారణాలు

స్వాతంత్ర్యం తరువాత భారత రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల సంఖ్య పెరగటానికి అనేక కారణాలు కలవు వాటిని ఈ క్రింది విధంగావివరించవచ్చు. అవి

1. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫార్సుల ఆధారంగా 1956 సంవత్సరంలో భాష ఆధారంగా రాష్ట్రాలను ఏర్పాటు చేయడం ప్రాంతీయ పార్టీల అవతరణ మరియు అభివృద్ధికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ప్రతి భాష మాట్లాడే వారికి ఒక రాష్ట్రం ఏర్పాటు చేయడం వల్ల ఆ భాష మాట్లాడే ప్రజల మధ్య ఐక్యత సంఘీభావం వస్తుంది అన్నారు కానీ ఈ నిర్ణయం ప్రాంతీయ పార్టీల అవతరణ మరియు ప్రాంతీయ పార్టీలు పెరగటానికి దారితీసింది.

2. రాష్ట్రాల మధ్య ఆర్థిక అభివృద్ధి లో తీవ్రమైన అసమానతలు ఉండటం రెండవ ప్రధాన కారణం. కొన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందలేదు. కేంద్రం కూడా సమాన అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోలేదు.ఫలితంగా ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాల నాయకులకు తమ ప్రాంత వెనుకబాటుతనానికి కేంద్రమే కారణమని ఆరోపించి అవకాశం లభించడమే కాకుండా వారి అనేక డిమాండ్లు నెరవేర్చుకోవడానికి ప్రాంతీయ పార్టీలను ఏర్పాటు చేసుకునే అవకాశం లభించింది.

3. అప్పటికే అధికారంలో ఉన్న పార్టీలు ఆయా రాష్ట్రాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం కావడం మరొక కారణం. ఫలితంగా ఆ సమస్యలను పరిష్కరిస్తామని ప్రజల దృష్టిని ఆకర్షించి తద్వారా కొందరికి ప్రాంతీయ పార్టీలను స్థాపించి అవకాశం లభించింది.

4. స్థానిక సమస్యలను జాతి దృష్టికి తీసుకురావడానికి కూడా ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. మన దేశంలో భాషలు, సంస్కృతులు, ప్రాంతాలు మరియు మతాలు ఉన్నాయి. కనుక వారి వారి ప్రత్యేకతలను రక్షించుకోవడానికి అభివృద్ధి చేసుకోవడానికి మరియు వారి వ్యక్తిత్వం నిలబెట్టుకోవడానికి ప్రాంతీయ పార్టీలను ఏర్పరుచుకున్నారు.

5. కుల రాజకీయాలు మరొక కారణం. అధికారం లో ఉన్న పార్టీ ఒక కులం లేదా వర్గం ప్రయోజనాల కొరకు పనిచేస్తుందన్న భావం మరొక వర్గం లో కలగడం, అలాంటి వివక్షత వల్ల నష్టపోయిన కులం, వర్గం ప్రత్యేక పార్టీని స్థాపించి ఉన్నాయి. ఉదాహరణకు పంజాబ్ లో అకాలీదళ్, మహారాష్ట్రలో శివసేన కేరళ లో ముస్లిం మొదలైనవి.తమ రాష్ట్రాల లో ఒక ప్రత్యేక వర్గ ప్రయోజనాలసాధనకై ఏర్పడ్డాయి.

6. స్థానిక నాయకుల వ్యక్తిత్వం పలుకుబడి కూడా ప్రాంతీయ పార్టీ ఆవిర్భావానికి దోహదం చేసింది. ఈ నాయకులు అక్కడి సమస్యల పట్ల వెంటనే స్పందించి కాకుండా వాటికి ప్రాంతీయ రంగు పులమడం ద్వారా ప్రజలు కూడా ఎన్నికలలో వారికి లేదా వారి ప్రతినిధులకు ఓటు వేయడం ఆరంభించారు. ఉదాహరణకు తమిళనాడులో రామస్వామి నాయకర్, అన్నాదురై, కరుణానిధి, ఎం.జి.రామచంద్రన్, ఆంధ్రప్రదేశ్లో ఎన్టీరామారావు, వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఉత్తరప్రదేశ్లో ములాయం సింగ్ యాదవ్, బీహార్లో లాలూ ప్రసాద్ యాదవ్, ఒరిస్సాలో నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ,మొదలగువారు.

7. జాతీయ స్థాయిలో బలమైన ప్రతిపక్షం లేకపోవడం మరొక కారణం.

8. రాష్ట్రాలు వాటి వ్యవహారాల విషయంలో కేంద్రం కనపరిచిన ధోరణి స్థానిక పార్టీలు ఏర్పడటానికి మరొక కారణం. అనగా ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను నిర్ణయించడంలో, ముఖ్యమంత్రి ఎంపికలో, మంత్రివర్గ సభ్యులను నిర్ణయించడంలో, రాష్ట్ర ప్రణాళికలు నిర్ణయించడంలో, పరిశ్రమల స్థాపన కేంద్రం కనపరిచిన ధోరణి,ఈ రాష్ట్ర నాయకుల పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల కేంద్రం చూపిన వివక్షత, అవమానం మొదలైనవి కారణంగా చెప్పవచ్చు. అందువల్లనే ఆయా రాష్ట్రాల్లో స్థానిక నాయకులు ఆ రాష్ట్ర ప్రజల గౌరవ మర్యాదలు కాపాడతామని ముందుకు రావడం, ప్రజలు దానిని అంగీకరించటం మనం గమనించవచ్చు. ఉదాహరణకు ఎన్టీ రామారావు తెలుగు జాతి గౌరవం నినాదం.

9. నాయకుల స్వార్థచింతన, స్వప్రయోజనాల రక్షణ మరొక కారణం. ప్రాంతీయ సమస్యల ఆధారంగా ప్రజలను రెచ్చగొట్టడం, సాధారణంగా ప్రజలు కూడా ఎలాంటి ఆకర్షక నినాదాలకు లొంగుతారు. ఫలితంగా ఆ ఈ విధంగా రెచ్చగొట్టిన నాయకుడు ఆ ప్రాంతానికి అధినేత అయ్యే అవకాశం ఉంటుంది.

**ముగింపు**

పై కారణాల వల్ల అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. అనేక రాష్ట్రాల్లో అధికారం నిర్వహిస్తున్నాయి. మరియు బలమైన ప్రతిపక్షం నిర్మాణంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. ప్రస్తుతం ముఖ్యంగా 1989 సంవత్సరం తర్వాత ప్రాంతీయ పార్టీలు ఆయా ప్రాంతాల పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో కూడా కీలకపాత్ర వహిస్తూ జాతీయ ప్రభుత్వం నిర్ణయించే స్థితికి వచ్చాయి.

# UNIT V – సంకీర్ణ రాజకీయాలు

## Introduction

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వ నేర్పాటు చేస్తాయి రాజకీయ పార్టీ లేకుండా ప్రజాస్వామ్యం విజయ వంతం కాదు. భారతదేశంలో బహుపార్టీ వ్యవస్థ కలదు. అనగా అనేక రాజకీయ పక్షాలు ఉంటాయి ఎన్నికల్లో పోటీ చేసినపార్టీలలో ఏదో ఒక పార్టీ పూర్తి మెజారిటీ సాధిస్తుంది. ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.1952 నుండి 1989 వరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 1977లో మినహా మిగిలిన అన్ని ఎన్నికల్లోనూ పూర్తి మెజారిటీ సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ 1989 నుండి ఇప్పుడు వరకు ఏ పార్టీ పూర్తి మెజారిటీ సాధించిన పరిస్థితి ఏర్పడింది. ఏ పార్టీ పూర్తి మెజార్టీ సాధించకుండా రెండు లేదా అంతకన్నా ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే దానిని సంకీర్ణ ప్రభుత్వాన్ని అంటారు ఇటువంటి సంకీర్ణ ప్రభుత్వాలు 1989 నుండి ఏర్పడుతూ వస్తున్నాయి.




### 1989 నేషనల్ ఫ్రంట్ కూటమి

1989, 9వ లోక్ సభ ఎన్నికలలో ఏ పార్టీ పూర్తి మెజారిటీ సాధించలేదు. కాంగ్రెస్ పార్టీ 197 స్థానాలు సాధించింది అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి కావలసిన మద్దతును సమకూర్చుకోలేక పోయింది. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలు కలిసి నేషనల్ ఫ్రంట్ ఏర్పడి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇది కేంద్రంలో మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం.

**యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం (1996)**

1996లో 11వ లోక్ సభ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో ఏ పార్టీ పూర్తి మెజారిటీ సాధించలేదు. బిజెపి అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 13 రోజులకే కుప్పకూలి పోయింది. ఆ తరువాత జనతాదళ్ నాయకత్వంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారులకు వచ్చింది. దేవగౌడ ప్రధానమంత్రి అయ్యాడు. కొద్దికాలం తరువాత సంభవించిన రాజకీయ పరిణామాల దృష్ట్యా ఐకె గుజ్రాల్ ప్రధానమంత్రి అయ్యాడు ఈ సంకీర్ణ ప్రభుత్వం కూడా కూలిపోయి 1998 లో 12 వ లోక్ సభ ఎన్నికలు జరిగాయి.


**N.D.A కూటమి (1998)**

1998లో లోక్ సభ ఎన్నికల్లో కూడా ఏ పార్టీ పూర్తి మెజారిటీ సాధించలేదు.కొన్ని ప్రాంతీయ పార్టీలతో కలిసి ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసింది. వాజ్ పాయ్ ప్రధానమంత్రి అయ్యాడు అన్నాడీఎంకే ఎన్డీఏకు మద్దతు ఉపసంహరించుకున్న కారణంగా 13 నెలలకు ఎన్డీఏ కూటమి పడిపోయింది ఆ తరువాత 1999 లో 13 వ లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి వాజ్ పాయ్ నాయకత్వంలో విజయం సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇది 2004 వరకు పూర్తికాలం అధికారంలో కొనసాగింది.

**U. P.A కూటమి (2004)**

2004 లో జరిగిన 14వ లోక్ సభ ఎన్నికలలో యూపీఏ కూటమి విజయం సాధించింది డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు 2009 లో కూడా యూపీఏ విజయం సాధించి 2014 వరకు అధికారంలో కొనసాగింది.2014 లో 2019 లో N.D.A కూటమి విజయం సాధించింది.

**భారతదేశంలో సంకీర్ణ రాజకీయాలు ప్రారంభం కావడానికి కొన్ని ప్రత్యేకమైన కారణాలు కలవు అవి.**




జాతీయ పార్టీలు ప్రజల యొక్క ఆశలను నెరవేర్చడంలో విఫలమైనాయి. ఇవి ప్రాంతీయ సమస్యలను పట్టించుకోలేదు. అందువలన వీటిపై

మన దేశంలో 1984 తర్వాత ప్రాంతీయ పార్టీలు బాగా పుంజుకున్నాయి. ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం పెరిగి జాతీయ పార్టీలను ప్రజలకు పక్కన పెట్టారు.

ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టడంలో విజయం సాధించారు. ప్రజల అభిమానం వైపు నడిచారు. కాబట్టి ప్రాంతీయ పార్టీలు బాగా బలము పుంజుకున్నాయి.

ఈ విధముగా భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడి పాలనసాగిస్తున్నాయి. ఈ ప్రయోగం విజయవంతమైందని చెప్పవచ్చు 30 సంవత్సరాల తర్వాత 2014 లోను 2019 లో బిజెపి లోక్ సభలో పూర్తి మెజారిటీ సాధించిది.అయినప్పటికీ ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతుంది.

# UNIT V – ప్రభావ వర్గాలు అర్థము, నిర్వచనం, రకాలు, విధులు ప్రాముఖ్యత

## Introduction

ఆధునిక రాజనీతి శాస్త్ర అధ్యయనంలో ప్రభావ వర్గాలు చాలా ప్రముఖపాత్ర నిర్వహిస్తాయి. తులనాత్మక రాజకీయాలు, రాజకీయ సామాజిక శాస్త్ర విభాగాలలో ప్రభావ వర్గాల అధ్యయనం తప్పనిసరిగా ఉంటుంది. 1940 వ దశకంలో మొదలైన ప్రవర్తన వాద విప్లవానంతరం లాంఛనేతర సంస్థల అధ్యయనానికి రాజకీయ ప్రక్రియ విశ్లేషణకు ప్రాముఖ్యం పెరిగింది. చట్టబద్ధమైన నిర్మితులను ఏవిధంగా వ్యవస్థాపరమైన సమూహాలు తమ తమ ప్రయోజనాల సాధనకు ప్రభుత్వాన్ని ప్రాతినిధ్య సంస్థలను ప్రభావితం చేస్తాయో అనేది కీలక పాత్ర వహిస్తుంది. అంతే కాకుండా ఆధునిక పారిశ్రామిక సంక్షేమ రాజ్యంలో ప్రభుత్వం అనేక కార్యకలాపాలను చేపడుతుంది. రాజ్యం సంస్థల అవసరం లేకుండా ఆధునిక సమాజంలో మనకు ఏ వ్యక్తి, వర్గం సమూహం కనిపించవు. అయితే విధాన నిర్ణయం దృష్టిని ఆకర్షించలేరు. అంతే కాకుండా పరిమిత వనరులు ప్రజా సమూహాల ప్రయోజనం కోసం వినియోగించడం సహజంగా పోటీ ఏర్పడింది. అందువల్ల విభిన్న వర్గాలు, వృత్తిపరమైన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ విధానాన్ని తమ తమ ప్రయోజనాలకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ నేపథ్యంలో ప్రభావ వర్గాల అధ్యయనం ప్రాముఖ్యం సంతరించుకుంది.

### ప్రభావ వర్గాల నిర్వచనం

తమ తమ ప్రయోజనాల సాధన కోసం కొంతమంది వ్యక్తులు సంఘటితమై స్వచ్ఛందంగా సంస్థ గా ఏర్పడి పోరాటాన్ని ప్రభావం వర్గంగా చెప్పవచ్చు.

### 1. లా పాలంబర (La Palombara)

అతని అభిప్రాయంలో ప్రయోజనం అంటే "ఒక ప్రభుత్వ విధానాన్ని లేదా నిర్దేశిత అధికారిక విలువలను ఒక ప్రత్యేకమైన నిర్దిష్టమైన దిశలో కోరటానికి ఉద్దేశించిన సమూహ అవసరం".

### 2. గాబ్రియల్ ఆల్మండ్, బ్రింగ్ హమ్ పావెల్ (Gabriel Almond and Bringham Powell)

వీరి దృష్టిలో ప్రభావం వర్గం అంటే "ప్రత్యేక అనుబంధంతో సమైక్య మైన ఒక వ్యక్తుల సమూహం" సమూహం తన వర్గాల ప్రయోజనాల కోసం సమీకృతమై పోరాడుతుంది.

### ప్రభావ వర్గాలు ఆవిర్భావం

ప్రాచీన గ్రీకు దేశములో, కూలిన సామ్రాజ్యాలు అనేక ముఠాలు పని చేస్తూ ఉండేవి. ఇవి పాలకవర్గాన్ని ఏదో ఒక విధంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నించేవి. అవి రాజ్యానికి వ్యవస్థాపరమైన సమూహాలకు మధ్య ఎప్పుడూ చర్య ప్రతిచర్య ఉంటూ ఉండేవి. న్యాయవాదులు, మతాచార్యులు, రాజవంశీయులు, భూస్వాములు, వ్యాపారుల గతంలో సమాజంలో పనిచేశారు.

**ప్రభావ వర్గాల లక్షణాలు**

ప్రభావ వర్గాల లక్షణాలు ఈ కింది విధంగా అధ్యయనం చేయవచ్చును.

1. సామాన్యంగా ప్రభ వర్గానికి ఒక నిర్ణీత ప్రయోజనం ఉంటుంది. దాన్ని సాధించడానికి ఎటువంటి ఆసక్తి ఉన్న వ్యక్తులతో ప్రభావం ఏర్పడుతుంది.

2. ప్రభావ వర్గం రాజకీయేతర సంస్థగా అవతరిస్తుంది. రాజకీయాలతో ప్రత్యక్ష లేదా పరోక్ష సంబంధాలు ఉన్నప్పటికీ ఒక రాజకీయ పక్షంగా ప్రత్యక్ష రాజకీయాలలో క్రియాత్మకంగా పాల్గొనదు.

3. ప్రభావం వర్గానికి రాజకీయ పక్షం మాదిరి ఒక నిర్దిష్టమైన రాజకీయ కార్యక్రమం అంటూ ఏదీ ఉండదు రాజకీయాలతో సంబంధం ఉంటుందే గానీ ప్రభుత్వ నిర్మాణంలో ప్రత్యక్ష సంబంధం ఉండదు.

4. ప్రభావ వర్గాలు తమ తమ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను కార్యక్రమాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తాయి.

5. ప్రభావ వర్గాలు రాజకీయాల్లో క్రియాత్మకంగా పాల్గొనక పోయినప్పటికీ రాజకీయ నేతలు సంస్థలు నిర్మాతలను నిరంతరం ప్రభావితం చేస్తూనే ఉంటాయి. అందువల్ల రాజకీయ వ్యవస్థలో ప్రభావం గణనీయమైన పాత్ర నిర్వహిస్తుంటాయి.

**ప్రభావ వర్గాల రకాలు**

ప్రాతినిధ్యం వహించే సమూహాన్ని బట్టి ప్రభావ గాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

**1. ఆసక్తి వర్గాలు 2.అభిజాత వర్గాలు**

పై వాటిలో మొదట ప్రస్తావించిన వర్గాలను గుర్తించడం పెద్ద కష్టం కాదు. ఎందుకంటే ఇందులో వ్యక్తులకు ఒకే రకమైన ప్రయోజనాలు ఉంటాయి. ఉదాహరణకు స్కూటర్ ఉత్పత్తి దారుల సంఘం ఇందులోని సభ్యులందరికీ ప్రయోజనకరంగా ఉంటుంది.

రెండో రకానికి చెందిన ప్రభావర్గాలు కొంత క్లిష్టంగా ఉంటాయి. ఇందులో ని సభ్యులు ఏకాభిప్రాయం లేక లక్ష్యం స్థిరంగా ఉండవు. వారి ఆసక్తులకు స్పష్టత శాశ్వతత్వాన్ని ఉండవు ప్రయోజనం బావ పరంగానే ఉంటుంది. కానీ స్పష్టంగా వ్యక్తం కాదు.

**ఆల్మండ్** ప్రభావ వర్గాలను మూడు రకాలుగా విభజించాడు అవి.

**1. సాహచర్య ప్రభావ వర్గాలు**

ఈ రకమైన ప్రభావం రకాలు స్థిరమైన ఇవి ప్రత్యేక ఆసక్తులకు వ్యక్తీకరిస్తాయి. వ్యవస్థ పరంగా సంఘటితమై పని చేయడం వల్ల ఎక్కువ ఫలితాలను సాధించగలుగుతారు కార్మిక సంఘాలు, మత సంఘాలు ఈ కోవకు చెందుతాయి.

### 2. సంస్థాగతమైన ప్రభావ వర్గాలు

సంస్థ పరమైన ప్రభుత్వాలు తమ లక్ష్యాలతో పాటు ఇతర ప్రయోజనాలు సాధించడానికి ప్రయత్నిస్తాయి సామాజిక రాజకీయ విధులు నిర్వహిస్తాయి శాసనసభలు, ఉద్యోగి బృందాలు, సైన్యం, మతపరమైన సంస్థలు, సంస్థాపరమైన ప్రభావ అ వర్గాలు.

### 3. సహచర్యేతర ఆసక్తి వర్గాలు

ఇవి బహిర్గతంగా కాకుండా వ్యక్తిగత సంబంధాల ద్వారా రూపొందుతాయి. బంధుత్వం, రక్త సంబంధం, కుటుంబం, వంశపారంపర్యత, భాషా సంబంధమైన సమూహాలు దీనికి ఉదాహరణలు.

**ప్రభావ వర్గాలు విభజన** జాన్ డి లీ "The Political System of United States" అనే గ్రంథంలో ప్రభావ వర్గాలను ఈ క్రింది విధంగా వర్గీకరించాడు.

1. ఆర్థిక ప్రయోజన వర్గాలు
2. సాధారణ వృత్తి సంబంధిత వర్గాలు
3. సంస్థాపరమైన వర్గాలు
4. మతసంబంధ వర్గాలు
5. భాష సాంస్కృతిక వర్గాలు
6. వినియోగదారుల సంఘాలు

సమాజంలో వివిధ వర్గాల ప్రజలు భిన్న ఆసక్తులను ప్రతిబింబిస్తూ వారి వారి ప్రయోజనాల కోసం ప్రయత్నించడానికి అనేక వర్గాలు ఏర్పడతాయి.

### ప్రభావ వర్గాల పద్ధతులు

తమ తమ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వ వర్గాలు రకరకాల పద్ధతులు అనుసరిస్తాయి. పైరవీ, బంద్,ఘెరావ్, అవినీతి మార్గాలు మొదలైనవి సమయానుకూలంగా ఆశయ సాధనకోసం భారతదేశంలో ప్రభావ వర్గాలు ఉపయోగిస్తున్నాయి.

## 1. పైరవీ

పాశ్చాత్య సమాజాల్లో వ్యవస్థాపరమైన ఆసక్తి వర్గాలు ప్రభుత్వ నిర్ణయం కర్తలను ప్రభావితం చేయడానికి సంబంధిత సభ్యులను అధికారులను తరచూ కలుచుకుంటూ వారికి తమ కోరికలను వివరిస్తూ వారిని వ్యక్తిగతంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తారు. ఈ పద్ధతిని "లాబీయింగ్" అంటారు. ప్రముఖ శాసనసభ్యులను ప్రభుత్వ అధికారులను రాజకీయ నేతలను

వ్యక్తిగతంగా కలుపుకుని వారితో సన్నిహిత సంబంధాలు పెంచుకుని అవసరమైతే కొన్ని ప్రలోభాలకు గురి చేసి వారిని తమ ప్రయోజనాలకు పొందేటట్లు చేస్తారు.

భారతదేశంలో వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వర్గాల పై రకరకాల పద్ధతులలో ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పక్షాలకు ముఖ్యంగా అధికార పక్షానికి ఉదారంగా విరాళాలు చెల్లిస్తారు. అధికార ప్రతిపక్షాలు పారిశ్రామిక సంస్థల పట్ల కృతజ్ఞతాభావంతో వ్యవహరించడానికి కారణం, అవి ఎన్నికల వ్యయాన్ని కొంతమేరకు భరించడమే అందువల్ల ప్రభుత్వ విధానాలను రూపొందిస్తున్నపుడు సహజంగా పారిశ్రామిక సంస్థల ప్రయోజనాలను ఏ రాజకీయ పక్షానికి చెందిన ప్రభుత్వం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

## 2. బంద్

బంద్ అంటే మూసివేయడం ప్రభావ  వర్గాలు తమ సమాజానికి అందించే వస్తువులు, సేవలను ఆపి వేయడం లేదా సమాజంలో జరిగే అన్ని కార్యకలాపాలను నిరోధించటం కూడా బంద్ అనవచ్చు. ఉదాహరణకు లారీ యజమానులు, ట్రక్ యజమానులు నిర్వహించే బంద్ లు. ఇది దేశవ్యాప్తంగా జరిగినప్పుడు దాన్ని "భారత్ బంద్" రాష్ట్రానికే పరిమితం అయినప్పుడు అది రాష్ట్ర బంద్ అవుతుంది. సాధారణంగా బంధువులు స్వచ్ఛందంగా జరగకుండా నిర్బంధంగా, హింస పద్ధతులు ద్వారా, దౌర్జన్య చర్యల ద్వారా అందరూ పాటించినట్లు నిర్వహించడం జరుగుతుంది. తమ ప్రత్యేక లక్ష్య సాధన కోసం ప్రజల సానుభూతిని సంపాదించడం కోసం ప్రభుత్వాన్ని లొంగదీసుకోవడానికి ప్రభావ వర్గాలు తరచూ నిర్వహిస్తున్నాయి.

## 3.ఘెరవ్

ఒక సంస్థలో ముఖ్య అధికారులు కదలనీయకుండా వారు బయటికి రాకుండా తమ కర్తవ్యాలను నిర్వహించకుండా అడ్డుకోవడాన్ని "ఘెరావ్" ఉంటారు. ఆందోళనకారులు వీరిని చుట్టుముట్టి కదలనీయకుండా చేయడం ప్రస్తుతం బాగా ప్రాచుర్యం పొందిన పద్ధతి. మరో మాటలో చెప్పాలంటే  "ఘెరావో" అంటే యాజమాన్యాన్ని కదలనీయకుండా చేసి వారిని ఒక ప్రదేశం లేదా గదిలో పెట్టి తాళం వేయటం అన్నమాట. ఇదే ఉద్దేశ్యం సంబంధిత అధికారులను వారి యధావిధిగా కర్తవ్య నిర్వహణ నుంచి నిరోధించడం ద్వారా కార్యాలయ స్తంభింపజేయడం, ఈ విధంగా యాజమాన్యాన్ని నిర్వహణ కార్యక్రమాలను నిర్వహించకుండా నిరోధించి తమ కోర్కెల సాధనకు వారిపై ఒత్తిడి తీసుకురావడం.

"ఘెరావ్" లతోపాటు రాస్తారోకో, "జైల్ బరో" మొదలైన ప్రత్యక్ష ఆందోళనే సాధనాలు తరచూ వినియోగించడం జరుగుతుంది. దీని వల్ల పారిశ్రామిక అత్యవసర సేవా రంగాల్లో అశాంతి అలజడులు అసౌకర్య పరిస్థితులు ఏర్పడతాయి. అంతే కాకుండా ప్రజల ఆస్తుల విధ్వంసానికి గురి అవుతాయి.

## ప్రభావ వర్గాల ప్రాధాన్యత

ప్రభావ వర్గాల ప్రాధాన్యత నానాటికీ పెరుగుతోంది. ఆధునిక రాజకీయ వ్యవస్థల పై ఈ వర్గాల ప్రభావం ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ చాలా ఉంది. దీనికి అనేక కారణాలు దోహదం చేస్తాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. ప్రజాస్వామ్యలో జాతీయ, రాష్ట్ర, స్థానిక ప్రయోజనాల నిమిత్తం ప్రభావ వర్గాలు సరిగా పని చేయాల్సి ఉంటుంది. పౌరునికి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటాయి.

2. ఆధునిక బహుతావాద సమాజలలో భిన్న వర్గాలు వృత్తులు ప్రయోజనాలు ఉన్న సముదాయాలు సహజంగా తన ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తాయి. వాటి వాటి ప్రయోజనాలను పాలకుల దృష్టికి తీసుకుని రావడానికి ముఖ్య పాత్ర నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలు, కార్మిక ఉద్యోగ వర్గాలు తమ కోరికల వ్యక్తీకరణకు ప్రభావ వర్గాల పై ఆధారపడుతున్నాయి.

**ముగింపు**

ప్రభావ వర్గాలు "అనిర్మిత చట్టసభలు"అనటం లో అతిశయోక్తి లేదు ఎందుకంటే నిజానికి చట్ట సభలలో ప్రవేశపెట్టే అనేక ముసాయిదా చట్టాలు తమ తమ ప్రయోజనాల మేరకు ప్రభావం వర్గాలవారు తయారు చేసినవి శాసనసభ సభ్యులకు అవసరమైన సమాచారాన్ని అందివ్వడం, తమ ప్రయోజనాలను హేతుబద్ధంగా వాదించడానికి అవసరమైన సూచనలు ఇవ్వడం, వారికి తమ సమస్యలు వివరించి అవసరమైన సౌకర్యాలు అందించడం ద్వారా శాసనసభ్యులకు ప్రభావం ఉపయోగపడుతున్నాయి. భారతదేశం బహుశావాద సమాజంలో అవడం వల్ల ప్రభుత్వ నిర్ణయాలు, పనితీరుపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సదరు ప్రజల ప్రయోజనాల వ్యక్తీకరణకు ప్రభావ వర్గాలు బాధ్యతగా స్వీకరిస్తాయి. ప్రయోజనాల వ్యక్తీకరణ ద్వారా సమాజంలోని వివిధ వర్గాలను సమీకరించి ప్రభుత్వం ప్రజల అవసరాలను, ఆశలను, ఆకాంక్షలను, సంక్షేమాన్ని, పట్టించుకున్నట్లు ప్రభావం వర్గాలు పనిచేస్తాయి. మరియు ఇటీవల కాలంలో కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు వివిధ వర్గాలు రాజకీయ పక్షాలు వాటి వాటి అనుబంధ సంస్థలు ప్రభావ వర్గాల ప్రభావంతో విధాన నిర్ణయాలు చేసి అమలు చేయడం మనకు అనుభవమే